నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
గురువారం నవంబర్ 07, 2024 www.navatelangana.com

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాం తనిఖీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాం వద్ద ఏర్పాటు చేసిన సెక్యూరిటీని , పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు విజయ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ మండలానికి..
ప్రత్యేక తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్లగొండ రూరల్ మండలానికి ప్రత్యేక తహసీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు . బుధవారం స్థానిక పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్లో ఆ పార్టీ నల్లగొండ మండల 8వ మహాసభ నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ సీనియర్ నాయకులు కుడతల భూపాల్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్లను ప్రోత్సహిస్తుంది తప్ప పేద ప్రజలను ఆదుకున్న పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రోత్సహిస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా ప్రజల ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తి రైతులకు మద్దతు ధర కల్పించాలని, వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు . ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, , ఇండ్ల స్థలాలు ఇవ్వాలని , అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇప్పటికే నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో వ్యవసాయం మీద ఆధారపడి అనేక రైతులు ఉన్నారన్నారు. వెంటనే సాగునీటి పంటకాలను తొవ్వి ప్రతి ఎకరానికీ నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కొండ అనురాధ, దొండ కృష్ణారెడ్డి, నలపరాజు సైదులు అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు జిల్లా అంజయ్య, కోండ వెంకన్న ,పోలే సత్యనారాయణ, బొల్లు రవీందర్, కట్ట అంజయ్య, మల్లెపోయిన లింగస్వామి, బొల్లోజు పార్వతమ్మ, వెంకటమ్మ ,యాదగిరి ,అంజయ్య, గోపాలు, జానయ్య ,తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర, ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం

- నల్లగొండలో3964 ఎన్యుమరేషన్ బ్లాక్‌లు
- సూర్యాపేట.3.58 లక్షలు, ఇండ్లు 2,603, ఎన్యుమరేషన్ బ్లాక్ లు
- యాదాద్రి భువనగిరిలో.2,47,354 ఇండ్లు 1938 మంది ఎన్యుమరేటర్ల నియామకం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రారంభమైంది. సర్వేను నిర్వహించేందుకు గాను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ ఇచ్చి ఎన్యుమరేటర్లగా నియమించారు. సమగ్ర కుటుంబ సర్వే సమర్థవంతంగా నిర్వహించేందుకు పదిమంది ఎన్యుమరేటర్లను, మండల స్థాయి అధికారులను 1 సూపర్వైజర్లను నియమించారు.

సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ప్రధాన, ఉప ప్రశ్నలతో కలిపి మొత్తంగా 75 అంశాలపై వివరాలు సేకరిస్తున్నారు. ఏ రోజుకారోజు మండల స్థాయిలో వివరాలను ఆన్‌లైన్ చేయనుండడంతో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందుతున్న వారు, ఇంకా మిగిలిన అర్హుల వివరాలు లెక్క తేలుతుంది.



ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ఈ సర్వే కీలకంగా మారనుంది. ఉమ్మడి జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల కుటుంబాల వివరాల సేకరణకు గాను ఎన్యుమరేటర్లను, సూపర్‌వైజర్లను నియమించి ,వారికి శిక్షణా కార్యక్రమాలను పూర్తి చేశారు.

నల్లగొండలో 3964 ఎన్యుమరేషన్ బ్లాకులు

నల్లగొండ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు 3964 ఎన్యుమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేయడం జరిగిందని, 3483 మంది ఎన్యుమరేటర్లను నియమించామని, అంతేకాక 349 మందిని రిజర్వులో ఉంచామని, మొత్తం 3832 మంది ఎన్యుమరేటర్లు ఈ సర్వేలో పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు.

నల్లగొండలో ఆమె సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. . సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు 349 మంది సూపర్వైజర్ లను, రిజర్వులో మరో 37 మందిని మొత్తం 386 మంది సూపర్వైజర్లను నియమించామని, వెల్లడించారు.

సూర్యాపేట.3.58 లక్షలుఇండ్లు, 2,603,ఎన్యూమరేషన్ బ్లాక్ లు

సూర్యాపేట జిల్లాలో.475 గ్రామ పంచాయతీలు , 5మున్సిపాలిటీలు లో అధికారుల అంచనా ప్రకారం 3.58 లక్షల ఇండ్లు, 2,603 ఎన్యూమరేషన్ బ్లాక్ లు, ఎన్యూమరేటర్లు 2800, సూపర్వైజర్లు 264 లతో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది.

యాదాద్రిభువనగిరిలో.2,47,354 ఇండ్లు
1938 మంది ఎన్యూమరేటర్ల నియామకం

యాదాద్రి భువనగిరి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే కోసం మొత్తం2,47,354 ఇండ్లు 1938 మంది ఎన్యూమరేటర్ల నియామకం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 2,47,354 ఇండ్ల సర్వే కోసం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఇతర శాఖల సిబ్బందితో కలిపి 1938 మందిని నియమించారు.

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను మున్సిపాలిటీ పరిధిలోని టీటీఎస్ కాలనీలో ఆమె తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ,6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలన్నారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు..
పెండింగ్ ఏరియల్స్ వెంటనే చెల్లించాలి

- 12 నుండి నిరవధిక సమ్మె 3వరోజు దీక్ష శిబిరంలో తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

మున్సిపల్ కార్మికులకు రావలసిన పెండింగ్ ఏరియర్స్, ఇతర స్థానిక సమస్యలు పరిష్కరించని యెడల నవంబర్ 12 నుండి నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ముందు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 3వ రోజు కొనిసాగాయి. ఈ దీక్ష శిబిరానికి తుమ్మల వీరారెడ్డి హాజరై మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేండ్లేగా ఏరియర్స్ బకాయిలు ఇవ్వాలని వివిధ రూపాల్లో ఆందోళన చేసినప్పటికీ మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. గత రెండేడ్లుగా మున్సిపల్ కార్మికులకు బట్టలు, చెప్పులు, సబ్బులు, నూనెలు, గ్లౌజులు, రెయిన్ కోట్స్ ఇవ్వడం లేదని అడిగినప్పుడల్లా టెండర్లు పిలుస్తున్నాం త్వరలో ఇస్తాం అని చెప్తూ దాటవేస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలో మున్సిపల్ కార్మికులకు ఆదివారం సెలవు కూడా లేకుండా పండుగలకు వారాంతపు సెలవులు ఇవ్వకుండా పనిచేయుచుకుంటున్నారని ఆరోపించారు. పెండింగ్ ఏరియార్స్, బట్టలు చెప్పులు, పండుగలు, వారంతపు సెలవులు అమలు చేయాలని కోరుతూ అక్టోబర్ 30న కమిషనర్‌కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని నవంబర్ 8 వరకు మున్సిపాలిటీ ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు. అప్పటి వరకు అధికారులు యూనియన్ నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల నవంబర్ 12 నుండి నిరవధిక సమ్మె చేస్తామని దానికి మున్సిపల్ పాలకవర్గమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ దీక్ష శిబిరంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, పట్టణ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాసరం రమేష్, నాగుల కరుణ, కత్తుల కృష్ణవేణి, టీ ఈశ్వరమ్మా, మేడి సుగుణమ్మ పేర్ల రమేష్, కాటేపలి శ్రవణ్ కుమార్, కాషాయ్య తదితరులు పాల్గొన్నారు.



మొదటి రోజే కులగణనపై తప్పటడుగులు

- ఇల్లు ఒకరిది... ఇంటి నెంబర్ మరొకరిది

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రభుత్వం చేపడుతున్న కులగణన కార్యక్రమంలో మొదటి రోజే తప్పటడుగులు పడ్డాయి. వివరాలలోకి వెళితే ...నందికొండ మున్సిపాలిటీ నాగార్జున సాగర్ పరిధిలో 12 వార్డులు ఉండగా ప్రతి వార్డుకి మున్సిపాలిటీ సిబ్బంది, టీచర్లతో పాటు ఒక వార్డుకి ముగ్గురిని కేటాయించారు. ఇప్పటికే కులగణన సర్వే విషయంలో శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. అయినా కూడా బుధవారం సర్వే లో భాగంగా మొదటి రోజు వార్డుల పరిధిలోని కొన్ని ఇండ్లకు కుల గణనకు సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అంటించారు. అయితే కొన్నిచోట్ల ఇంటి యజమాని పేరు ఒకటి ఉంటే ఇంటి నెంబర్ మరొకటి రాసి అంటించారు. ఇంటి యజమానులు సర్వే సిబ్బంది అంటించిన స్టిక్కర్లు లలో తప్పులు ఉన్నాయని చెప్పినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. కుటుంబ సర్వే విషయంలో శిక్షణ ఇచ్చిన తర్వాత కూడా సర్వే సిబ్బంది చేసే చిన్న చిన్న తప్పులకు ఉన్నత అధికారులు ఇబ్బంది పడే అవకాశం ఉంది. .ఈ విషయంలో స్థానిక మున్సిపల్ అధికారులను వివరణ కోరగా స్థానిక మున్సిపల్ కమిషనర్ సెలవులో ఉండగా కింది స్థాయి సిబ్బంది కుటుంబ సర్వేను పర్యవేక్షిస్తున్నట్టుగా తెలుస్తుంది.

రైతులను నిలువునా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సీసీఐ కేంద్రం ఎదుట రైతుల ధర్నా

నవతెలంగాణ- చండూరు



పత్తి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతుందని మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం మండల పరిధిలోని బంగారిగడ్డ మంజీత్ కాటన్ మిల్ వద్ద వివిధ గ్రామాలకు చెందిన రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 20 రోజుల క్రితం సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. బుధవారం కొంతమంది రైతులు పత్తి కేంద్రానికి తీసుకురాగా తేమ శాతం ఏక్కువగా ఉందంటూ కొనుగోలు చేయాలేమని నిర్వాహకులు తెలుపుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు తడిసి పత్తి తేమ శాతం13 ఉన్న కొనుగోలు చేయడం లేదన్నారు. తేమశాతం ఏక్కువగా ఉన్న పత్తి రేటు తగ్గించి కొనుగోలు చేయాలని కోరిన నిర్వహకులు పట్టించుకోవాడం లేదని వాపోయారు. తేమ శాతం సడలించి పత్తి కొనుగోలు చేసే విధంగా అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యాడ్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందా లని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిల్లుకు పోయిన తర్వాత మ్యచర్ సరిగా లేదని తీసుకు పోయిన ధాన్యంలో కోతలు పెట్టేవారని అలాంటివి జరగకుండా మిల్లర్లతో మాట్లాడాలని రైతులు ,మార్కెట్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. మిలర్లతో ఎలాంటి సమస్యలు ఎదురైనా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

ఈ సెంటర్‌లో సన్నరకం ధాన్యాన్ని విక్రయించుకోవచ్చు : ఏపీఎం

గతంలో ఈ ఐకేపీ సెంటర్‌లో దొడ్డురకం ధాన్యమే కొనుగోలుకు పర్మిషన్ ఉందని, ఇప్పుడు దొడ్డురకంతోపాటు సన్నరకం ధాన్యం కొనుగోలుకు ఒకటి, రెండు రోజులలో పర్మిషన్ వస్తుందని, సన్నరకం ధాన్యాని తెచ్చుకొని విక్రయించుకోవచ్చని ఏపీఎం నర్సింహా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శారదా, ఇంచార్జీ ఎంఆర్ఓ అనిల్ కుమార్ జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మెన్ కలసాని చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,మండల యూత్ అధ్యక్షులు అనుముల అంజి, డైరెక్టర్లు పాండు నాయక్, రాములు నాయక్, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్

నవతెలంగాణ- నకిరేకల్



రైతులు దళారీలను నమ్మి మోసపోవద్దని జిల్లా అదనపు కలెక్టర్ జె . శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తడి లేకుండా ఆరబెట్టుకొని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలకు అన్ని వసతులు కల్పించిందన్నారు. ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ధాన్యం మిల్లుకు వెళ్లిన రెండు రోజుల్లో రైతుల ఖాతాలోకి డబ్బులు జమ అయ్యే విధంగా వాటి రికార్డులను జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డి ఎం సి ఎస్ సి హరీష్, తహసిల్దార్ జమీరుద్దీన్, కేంద్ర నిర్వాహకులు ఉన్నారు.

సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తాం

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో మురుగు కాలువలో చెత్తాచెదారం చేరడంతో నీరు సాఫీగా ప్రవహించకపోవడంతో పరిశీలించారు. సిమెంటు పైపు ఉన్న స్థానంలో మురికి కాలువ నిర్మించి భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు ఆయన వెంట కౌన్సిలర్లు చౌగోని రాములమ్మ సైదులు, నాయకులు ఒంటెపాక శ్రీకాంత్, కొండ శివ, స్థానికులు ఉన్నారు.

పత్తి రైతుల గోస



బారులు తీరిన పత్తి ట్రాక్టర్లు



- 12 శాతం తేమ మించితే కొనుగోలు చేయని సీసీఐ అధికారులు
- సీసీఐ కేంద్రాల వద్ద బారులు తీరిన పత్తి ట్రాక్టర్లు..
- పడిగాపులు కాస్తున్న రైతులు
- గత్యంతరం లేక దళారులకు అమ్ముకుంటున్న వైనం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలో 52,024 ఎకరాల విస్తీర్ణం ఉండగా అందులో పత్తి సాగు చేసే విస్తీర్ణం 28,486 ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారు. ఆగస్టు సెప్టెంబర్ లో కురిసిన వర్షాలతో పూత, కాత రాలి దిగుబడి తగ్గింది . కనీసం చేతికొచ్చిన పత్తి పంటకు మంచి ధర ఉంటే పెట్టుబడి అయిన వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే ఎదురైంది. సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తి తెచ్చిన రైతులకు అధికారులు నిబంధనల ప్రకారం 12 శాతం తేమ కు ఎక్కువ ఉంటే పత్తిని కొనుగోలు చేయకుండా నిరాకరించడంతో ఆందోళనకు గురవుతున్నారు . 20 రోజుల క్రితం మునుగోడు మండలంలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కానీ మూడు రోజుల నుండి పత్తి కొనుగోలు చేయడంతో పత్తిని అమ్ముకునేందుకు మిల్లుల వద్దకు 100కుపైగా ట్రాక్టర్లలో పత్తి తీసుకు వచ్చారు. అధికారులు మాత్రం 12 శాతం తేమ ఉన్న ట్రాక్టర్లను కొనుగోలు చేసి మిగిలిన ట్రాక్టర్లను అధిక తేమశాతం పేరుతో నిరాకరిస్తున్నారు .

అవస్థలు పడలేక దళారులకు అమ్ముకుంటున్న వైనం..

చిన్న ,సన్న కారు రైతులతో పాటు కౌలు రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతుర పొందాలంటే అందని ద్రాక్షలా మారిందని అని వాపోతున్నారు . గత్యంతరం లేక 7500 ల మద్దతు ధర పొందాల్సిన రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు సైతం కఠినంగా వ్యవహరిస్తుండడంతో అవస్థలు పడలేక ,గత్యంతరం లేక దళారులకు రూ.6000 నుండి 6,500 కు అమ్ముకుంటున్నారు.

రైతు కలత చెందుతున్నాడు.. పండించిన పంట ఎప్పుడమ్మాలని! అన్నదాత ఆవేదనతో రగులుతున్నాడు..కేంద్రాలు ఏర్పాటు చేసినా ఎందుకు కొనడం లేదని! కర్షకుడు కన్నీరు పెడుతున్నాడు.. మద్దతు ధర చేతికందడం లేదని!ఆరుగాలం శ్రమించే రైతుల గోస తీరడం లేదు .. రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంటను అమ్ముకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. పండించిన పత్తి పంటను మద్దతు ధరకు అమ్ముకోలేక మదన పడుతున్నారు.. సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్ముకునేందుకు ఆశతో వచ్చిన అధికారులు పెట్టే నిబంధనలకు రోజుల తరబడి కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపరించింది.

పెట్టుబడి సైతం రాలేని దీనస్థితిలో రైతులు..

సొంతభూమి ఉన్న రైతులు ఎకరం పత్తి సాగు చేస్తే 30 నుండి 35 వేల ఖర్చు వస్తున్నది. ఎకరం లో దిగుబడి 5 నుండి 6 క్వింటాల లోపు మాత్రమే పత్తి పంట దిగుబడి వస్తుండడంతో రైతుకు పెట్టుబడి సైతం రాలేని దీనస్థితిలో అవస్థలు పడుతున్నారు. కౌలు రైతులు మాత్రం కౌలు, పెట్టుబడులు పెట్టి మిగిలేది ఏమీ లేదని కంటతడి పెడుతున్నారు.

16 శాతం మ్యాచ్ వచ్చిందని ఆపారు.
జినుకుంట్ల యాదయ్య ,మంగ దొడ్లగూడెం

నాకు మూడు ఎకరాల భూమి ఉంది. ఆ భూమిలో పత్తి పంట వేశాను . మొదటి సారి పత్తి 8 క్వింటాలు ఊర్లోనే 6 వేల కు క్వింటల్ చొప్పున అమ్ముకున్నాను . ఈసారైనా సీసీఐలో అమ్ముకుందామని నాలుగు క్వింటాల పత్తిని కిరాయి ఆటోలో తీసుకొచ్చాను. 16 శాతం మ్యాచర్ వచ్చిందని తీసుకోకుండా ఆపారు .

ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి..
సాగర్ల మల్లేష్ , సీపీఐ(ఎం) మునుగోడు మండల కార్యదర్శి



సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన పత్తికి ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి. తేమశాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయెద్దు. ఈ ఏడాది పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు రావడంతో పూత, ఖాతా రాలిపోవడంతో పంట దిగుబడి తగ్గింది. రైతులు పెట్టిన పెట్టుబడి కూడా వెళ్లే పరిస్థితులు లేవు . పత్తి కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులను జమ చేయాలి. ఇబ్బంది గురి చేస్తే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.

80 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-మఠంపల్లి

మండల పరిధిలోని పెదవీడు గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 80 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. సీఐ చరమందరాజు ఆధ్వర్యంలో పక్కా సమాచారం మేరకు తెల్లవారుజామున వాహనాల తనిఖీ చేస్తుండగా 3 బొలేరో వాహనాలను తనిఖీ చేయగా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్ల గుర్తించామన్నారు. సుమారు 80 క్వింటాళ్ల బియ్యం ఉన్నాయన్నారు. మఠంపల్లినుంచి ఆంధ్రకు తరలిస్తుట్టుగా తెలిపారు. సదరు వాహనాలను సీజ్ చేసి డ్రైవర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మండలంలో అక్రమంగా రేషన్ బియ్యం దందా నిత్యకృత్యమైందని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రతిఘటన ఉద్యమ నేతల ఆశయాలు సాధించాలి



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండల పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో ప్రతిఘటన పోరాటంలో అమరత్వం పొందిన అమరవీరుల ఆశయాల సాధన కోసం బుధవారం భారీ ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ శ్రీకాకుళం గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో నవంబర్‌లోనే అమరులయ్యారు. చంద్ర పుల్లారెడ్డి పొట్ల, రామ నరసయ్యనీలం రామచంద్రయ్య, వెంపటి సత్యం, ఆదిపట్ల కైలాసం, పంచాది కృష్ణమూర్తి, ప్రజల కోసం ప్రాణాలు అర్పించారు. నవంబర్ 1 నుండి 9 వరకు అన్ని గ్రామాలలో ఊరేగింపులు బహిరంగ సభలో గ్రూప్ సమావేశాలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, పిఓడబ్ల్యుజిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ,జిల్లా ఉపాధ్యక్షురాలు అలుగుబెల్లి వాని, పివైఎల్ మండల నాయకులు పోతురాజు, ప్రతాప్, గ్రామ పార్టీ నాయకులు కల్లం చర్ల లింగయ్య పాల్గొన్నారు.

ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలి

- తప్పుడు సమాచారం ఇవ్వరాదు
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట/సూర్యాపేటకలెక్టరేట్

ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని, తప్పుడు సమాచారం ఇవ్వద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం స్థానిక 16వ వార్డు 100ఫీట్ రోడ్ వద్ద జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను కలెక్టర్ తేజస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు పోవద్దని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఒక్క ఇంటిని కూడా వదలకుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 16 వార్డు నందు 7 బ్లాకు లు 1130 గృహాలు, 8 మంది ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్, స్పెషల్ అధికారులు నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. 6 తేదీ నుండి 7వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్ సర్వే చేస్తారని తదుపరి 8వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటిని కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే అన్నిటికీ ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో 23 మండల ,మున్సిపాలిటీలు కలిపి మొత్తం 3, 57,071 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 2601 మంది ఎన్యుమరెటర్స్, 263 మంది సూపర్వైజర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. సర్వే ప్రక్రియకు నియమించిన మండల, నియోజకవర్గ, జిల్లా, ప్రత్యేక అధికారులు,సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సర్వే వివరాలను ఏరోజుకారోజు డేటా ఎంట్రి చేయడం జరుగుతుందని అందుకు సంబంధించి డేటా ఏంటి సిబ్బందిని కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రి జరిగినప్పుడు ఎన్యుమరెటర్స్ తప్పక ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తారని ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని సర్వేలో ఎలాంటి అపోహలకు గురి కావద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. సర్వే అంతా గోప్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు ,మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, సూపర్వైజర్ ప్రసిద్ధు, ఎన్యుమరెటర్ నాగమణి పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని రాజనాయక్ మరియు కోక్యా నాయక్ తండాలలోని ఐకేపీ దొడ్డు రకం కేంద్రాలను బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు సందర్శించారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేసి మాట్లాడారు. దొడ్డు రకం బస్తాలను ఆకుపచ్చ సూతిలితో కుట్టవలేనని, సన్న రకం బస్తాలను ఎరుపురంగు సుతిలితో కుట్టవలనని తెలిపారు.ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా కొనుగోళ్లు జరుపాలన్నారు. 48 గంటలలో రైతు ఖాతాలలో డబ్బులు పడేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల ప్రత్యేక అధికారి నర్సింగరావు, తహసిల్దార్ హరిప్రసాద్ , ఎంపీ ఓ బీమ్ సింగ్, ఏటీఎం మధుసూదన్, గిర్దావర్ మహబూబ్, సుజిత్ పంచాయతీ కార్యదర్శి, ఎంపీ ఎస్ఓ కిషన్ మరియు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిధిలోని మామిడాల గ్రామంలో ఐకేపీ దొడ్డు రకం కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రమాణాలకు, నియమ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు జరుగుతాయని, రైతు పండించిన ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేస్తామన్నారు. సీరియల్ ప్రకారము కొనుగోలు జరుగుతాయని, ఓపికతో రైతులు ప్రభుత్వ ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని అమ్ముకోవాలని తద్వారా ప్రభుత్వం ఇచ్చే మంచి గిట్టుబాటు ధరను పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల తహశీల్దార్ హరి ప్రసాద్ ,ఆర్ఐ మహబూబ్,రైతులు,హమాలీ, కొనుగోలు కమిటీ ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

'ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి'

నవతెలంగాణ-పెన్ పహాడ్

అదనంగా హమాలీలను నియమించుకొని ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఇన్‌చార్జి తహసీల్దార్ లాలునాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లుతో కలిసి బుధవారం పరిశీలించారు. తేమ, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. ధాన్యం తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అజయ్ నాయక్, ఏపీఓ రవి, ట్యాబ్ ఆపరేటర్ స్వరూప, వివికే గీతారాణి, నిర్వాహకులు శైలజ, చంద్రకళ, లలితమ్మ, రైతులు నాగయ్య, యలమంచి, పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు కూతురు మరియు కుమారుడు సహస్ర, ధీరజ్ పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రత్యేక అతిథులుగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మూల అశోక్ రెడ్డి, కొండల్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, నాయకులు ఎండి హఫీజ్, తిరుమణి యాదగిరి, హీరూ నాయక్, కిష్ట నాయక్, పత్తేపురం సుధాకర్, ఎల్సోజు నవీన్, కౌన్సిలర్ భాస్కర్ నాయక్, దండుగుల యాదగిరి, కొత్తగట్టు యాకన్న తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌటపల్లి ఆలయాల ఈఓగా శంబిరెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని చౌటపల్లి వేణుగోపాల స్వామి, శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాల కార్యనిర్వహణ అధికారిగా నాగేళ్ళ శంబిరెడ్డి బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. మెళ్లచెరువు రామాలయ ఈఓ వున్న శంభిరెడ్డి ప్రస్తుత ఈఓ లక్ష్మణరావు నుండి అదనపు బాధ్యతలు చార్జి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు సింగారపు సైదులు పాల్గొన్నారు.

నూర్పిడిలో జాగ్రత్తలు పాటించాలి: ఏఓ

నవతెలంగాణ-మునగాల

వరి పంటలను యంత్రాలతో కోసే సమయంలో రైతులు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తరువాతనే నూర్పిడి చేయాలన్నారు. అలా చేస్తేనే పంటలో తాలు లేకుండా వుంటుందన్నారు. వరి కోసే యంత్రాలు పంటలు కోసే ఇప్పుడు బ్లోయింగ్‌ను ఆన్‌లో వుంచినట్లయితే తాలు లేకుండా పోతుందన్నారు. మిషన్ రన్నింగ్‌లో వున్నప్పుడు ఆర్పీఎంను 18లో వుంచుకోవాలని డ్రైవర్లకు సూచించారు. గేర్ స్నోట్‌ను ఎ2 నుంచి బి1లో పెట్టి కోత కోయాలన్నారు. ఈ జాగ్రత్తలు పాటిస్తే వరి పంటలో తాలు, మట్టిపెళ్ళలు, గడ్డి రాకుండా వుంటుందన్నారు.

రేపు శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ జాబ్ మేళా

నవతెలంగాణ-తుంగతుర్తి

రేపు (ఈనెల 8న) సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ భరత్ కుమార్ తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్‌కు నెలకు 18 వేల రూపాయలు, మేనేజర్ పోస్టుకు నెలకు 25వేల రూపాయలు జీతం ఉంటుందని, 22 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. జిల్లా కేంద్రంలోని మమతా హెూటల్ దగ్గర గల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. వివరాల కోసం 9110549902, 9966264936 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

దళితుల పక్షపాతి వంగవీటి రామారావు

నవతెలంగాణ-కోదాడరూరల్



దళితుల పక్షపాతి వంగవీటి రామారావు అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పులి సులోచన రావు తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కొంతమంది స్వార్థ రాజకీయాల కోసమే కావాలని ఆయన పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వంగవీటి రామారావు కొమరబండ గ్రామంలో మాదిగల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాలు సిసి రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. కోదాడ ఎంపీపీగా ఉన్న సమయంలో మాదిగల ఆ భివృద్ధి కోసం మండల వ్యాప్తంగా ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొండ పూర్ణచంద్రరావు మాదిగ, ప్రధాన కార్యదర్శి గద్దల వెంకటేశ్వర్లు మాదిగ, కూచిపూడి మాజీ సర్పంచ్ సుందర్ రావు మాదిగ, పులి రాజారావు మాదిగ, ఎర్రమల నాగార్జున, బండి చిన్నకోటయ్య మాదిగ, పోలంపల్లి జాన్ మాదిగ, బండి సత్యం మాదిగ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-మునగాల

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కలకోవ గ్రామంలో పార్టీ గ్రామ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల ధాన్యానికి రూ.500 బోనస్‌ను వర్తింపజేయాలని సూచించారు. సన్న రకం ధాన్యానికే ప్రభుత్వం బోనస్ ఇస్తామనటం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోలు ప్రారంభిం చే విధం గా చర్యలు చేపట్టాలన్నా రు. ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చడమే తప్ప ధాన్యం కొనుగోళ్ళను ఇంకా ప్రారంభించక పోవటం బాధాకరమన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ పాలనలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చారని ఆరో పోషించారు. ఎనిమిది గంటల ప ని దినాలను 12 గంటలకు పెంచా రని కార్మికుల పై పని భారం మో పారని ఆవేదన వ్యక్తంచేశారు. భవిష్యత్తు లో జరగబోయే ఉద్య మాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు, పార్టీ మండల కార్య దర్శి వర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, ఎస్కే సైదా, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూర స్వరా జ్యం, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, బోళ్ల కృష్ణారెడ్డి, వెంకట కోటమ్మ, వెంక టాద్రి, గోగిరెడ్డి వెంకట్ రెడ్డి, గురవయ్య, పాల్గొన్నారు. అనంతరం గ్రా మ కన్వీనర్‌గా సురభి వెంకటనా రాయణ,నూతన గ్రామ శాఖ కార్యదర్శులుగా కాసాని ముత్తయ్య, మండవ శాంతి, పడిసిరి నరసిం హారావు, వెంకట కోటమ్మలను ఏక గ్రీవంగా ఎన్నుకొన్నారు.

సైబర్ మోసగాళ్ల మాయలో పడొద్దు

- సైబర్ సెక్యూరిటీ సెల్ డీఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ-సూర్యాపేట

సీనియర్ సిటీజన్స్ సైబర్ మోసగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సైబర్ సెక్యూరిటీ సెల్ డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో సైబర్ మోసాలపై సీనియర్ సిటిజన్స్‌కు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా రెట్టింపుగా పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టడంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ సెల్ పనిచేస్తుందని తెలిపారు. సైబర్ మోసాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం మొబైల్ బ్యాంకింగ్ పెరిగిపోయిన క్రమంలో.. సైబర్ మోసగాళ్లు మాయమాటలతో మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అనేక సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలకు మెసేజ్‌లు పంపిస్తూ ఫోన్ చేస్తూ బహుమతులు వచ్చాయని మంచి ఆఫర్స్ ఉన్నాయని, సీనియర్ సిటిజన్స్ కోసం హెల్త్ స్కీములు ఉన్నాయని, ఇన్సూరెన్స్ స్కీములు ఉన్నాయని, ప్రమాదం జరిగినదని, హాస్పటల్‌లో డబ్బు కట్టాలని, ఆధార్ అప్డేట్ చేయాలని, బ్యాంక్‌కు ఫోన్ నంబర్ లింక్ చేయాలి అంటూ ఇలా సామాజిక మాధ్యమాల ద్వారా లేదా మొబైల్ ఫోన్కు ఎస్ఎంఎస్ ద్వారా లేదా బ్లూ లింకు ద్వారా సమాచారాన్ని చేరవేసి మీ వ్యక్తిగత వివరాలను అందులో నమోదు చేయమంటారని వివరించారు. అపరిచితులు వీడియో కాల్ చేసినప్పుడు తెలియకుండా వీడియో కాల్ అటెండ్ చేయవద్దని ఆ వీడియో కాల్ వెనకాల నగ్నంగా ఉండే స్త్రీ ఉండి మిమ్మల్ని బ్లాక్మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసే అవకాశం ఉందన్నారు.ఎవరైనా సైబర్ మోసాల బారిన పడినట్లు గుర్తించిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు, www.cybercrime.gov.in కు పిర్యాదు చేస్తే అకౌంట్ ఫ్రీజ్ చేసి డబ్బు ఇప్పించే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,యసై గోపికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ పర్యాటక యవనికపై తెలంగాణ టూరిజం



- తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యాటక రంగాపై ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రపంచ పర్యాటక యవనికపై తెలంగాణ టూరిజం తనదైన ప్రత్యేకతను చాటుతోందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక పర్యటనలో భాగంగా ఆవిర్భవిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం -పర్యాటక రంగానికి మేలు చేసే అవకాశాలు అనే థీమ్‌తో బుధవారం లండన్‌లోని ఎక్సెల్ హాల్స్‌లో జరుగుతున్న 44వ వరల్డ్ టూరిజం అండ్ ట్రావెల్ మార్కెట్ ప్రదర్శనలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రదర్శనలో ప్రపంచ వ్యాప్తంగా 125 దేశాలు, భారత్ నుంచి 10 కి పైగా రాష్ట్రాలు పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా తెలంగాణ పర్యాటక అందాలు, చారిత్రక ప్రదేశాల ఛాయాచిత్రాలను డిజిటల్ స్క్రీన్‌లో ప్రదర్శించడం జరిగిందని చెప్పారు. ప్రతిష్టాత్మక లండన్ టీ ఎక్స్చేంజ్ చైర్మన్ ఆల్యూర్ రెహమాన్‌తో ప్రత్యేకంగా భేటీ కావడం జరిగిందన్నారు. పర్యాటక శాఖ అభివృద్ధిలో భాగంగా విదేశీ పెట్టుబడులు, హైదరాబాద్‌లో టీ ఎక్స్చేంజ్ ఔట్లెట్ ఏర్పాటు, లండన్ ఐ తరహాలో హైదరాబాద్‌లో జాయింట్ వీల్ ఏర్పాటు చేయడం, తదితర అంశాల గురించి చర్చించామన్నారు. తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకే వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ పర్యాటక స్టాల్‌ను యూకేలో భారత హైకమిషనర్ విక్రమ్ దురై, కేంద్ర పర్యాటక శాఖ డీజీ ముగ్ధ సిన్హా, గోవా పర్యాటక శాఖ మంత్రి రోహన్ ఖంటే, ఒడిషా డిప్యూటీ సీఎం ప్రవతి ఫరీదా, రామోజీ ఫిల్మ్ సిటీ ఎండీ విజయేశ్వరి సందర్శించారు.

కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా



నవతెలంగాణ-సూర్యాపేట

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసేలా కులగణన ప్రక్రియను చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజాలు అన్నారు. బుధవారం స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి వారు మాట్లాడారు. 52 శాతం ఉన్న బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాణించేలా కులగణన నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మదిరెడ్డి రమణారెడ్డి, కొప్పుల వేణు, షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, ఎడ్లవీరయ్య, గంగా భవాని, శ్రీవిద్య జ్యోతి కరుణాకర్, మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, వల్లపు దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లల రమేష్ నాయుడు, నేరేళ్ల మధు, ఫారూఖ్, బండి బొజ్జయ్య గౌడ్, యాట ఉపేందర్, ధర్మ కరుణాకర్ రెడ్డి, సూరయ్య పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి



నవ తెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) సభ్యురాలు మామిడి ఎల్లమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం స్థానిక బ్రాహ్మణ కళ్యాణ మండపంలో జరిగిన సీనియర్ నాయకురాలు మామిడి ఎల్లమ్మ సంతాప సభలో ఆయన మాట్లాడారు. అనేక కష్టనష్టాలు వచ్చినప్పటికీ కడ వరకు పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి మామిడి ఎల్లమ్మ చేసిన కృషి మరువలేనిదన్నారు. మామిడి ఎల్లమ్మ భర్తమామిడి పుల్లయ్య సీతారాంపురం ఏరియాలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆమె మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని యువత ఆమె ఆశ సాధన కోసం కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, వేల్పుల వెంకన్న, జిల్లా పల్లి నరసింహారావు, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పార్టీ పెన్ పహాడ్ మండల కార్యదర్శి రణపంగా కృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు,సిఐటియు జిల్లా నాయకులు మేకనబోయిన శేఖర్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షు లు అర్వపల్లి లింగయ్య పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మాజీమంత్రి పరామర్శ



నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఇటీవల మరణించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు గార్లపాటి చంద్రారెడ్డి కుమారుడు గార్లపాటి అరవింద్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన కొండపర్తి గోపయ్యచారి తండ్రి కొండపర్తి సత్యనారాయణచారి, మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన మండాది రమేష్ తల్లి మండాది మల్లమ్మ మృతి చెందగా బుధవారం వారి గృహాలకు మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, పిఎసిఎస్ చైర్మన్ లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, షేక్ భాష, తూముల ఇంద్రసేనారావు, మండల నాయకులు రామినేని కృష్ణయ్య, జూలకంటి వెంకటరెడ్డి, బాదే ధర్మయ్య చెన్ను శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకన్న, బిట్టు నాగేశ్వరావు, ధనియాకుల సత్యనారాయణ, కేశిరెడ్డి రాంకోటిరెడ్డి, పొదిల నాగార్జున, ఎగ్గడి మురళి, దాచేపల్లి సుధాకర్, మీసాల లచ్చయ్య, మీసాల లింగయ్య, నల్లపు శ్రీనివాస్, దాచేపల్లి సుధాకర్, రణపంగ సైదులు, రణపంగ నరసయ్య, రణపంగ దుర్గయ్య, మామిడి నవీన్, బట్టిపల్లి మధు, వెంకన్న, గుండు మణిదీప్, నూకల వెంకన్న, సలిగంటి సీతారాములు, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్నా నేటికీ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి మాట్లాడారు. ధాన్యాన్ని కాంటా వేసి వెంటనే లిఫ్ట్ చేయించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. అకాల వర్షాల నుండి రైతులు పండించిన పంట ఐకెపి కేంద్రాలలో కొట్టుకుపోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా ఐకెపి కేంద్రాలకు వచ్చిన అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల ముందు కింటా వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించిందని దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు యాతాకుల మల్లయ్య, బెల్లంకొండ చక్రయ్య, మూల విజయరెడ్డి, గంపల ఎల్లయ్య, రాచకొండ సైదులు, ములకలపల్లి సైదులు, అంకం వెంకన్న, మల్లమ్మ, లింగమ్మ, ముత్తమ్మ పాల్గొన్నారు.

విద్యార్థి అమరవీరులకు నివాళులు

నవతెలంగాణ-కోదాడ టౌన్



స్థానిక వాగ్దేవి కాలేజీలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థి అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యార్థి అమరులకు నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షులు డి వేణు పాల్గొని మాట్లాడారు. ఉద్యమ ప్రస్థానంలో పి డిఎస్ యు నిర్మాత జంపాల ప్రసాద్ మొదలుకొని శ్రీపాద శ్రీహరి, రంగవల్లి, మధుసూదన్, కోలాశంకర్, మారోజు వీరన్న, యానాల వీరారెడ్డి, చేరాలు, సాంబయ్య, సత్యానందు లాంటి అనేకమంది విప్లవ విద్యార్థి వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని అన్నారు. సమ సమాజమే ధ్యేయంగా ఉదయించిన జార్జిని మతోన్మాదశక్తుల చేతిలో బలైనాడని, పి డిఎస్ యు విద్యార్థి ఉద్యమాలకు వన్నె తెచ్చిన జంపాల ను ఎమర్జెన్సీ చీకటి రోజుల్లోనవంబర్5 న, ఆ తదనంతరం అనేకమంది మెరికలాంటి విద్యార్థి వీరులను రాజ్యం పొట్టనపెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి అమరులు కోరుకున్న లక్ష్యాలను సాధించేందుకు వారు అందించిన స్ఫూర్తితో విద్యార్థులు విద్యారంగ సమస్యల పరిష్కారం కై పోరాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అక్షయ్, శ్రావ్య త్రివేణి, రమ్య, మణికంఠ, కిరణ్, జ్యోతి, సిరి పాల్గొన్నారు.

బంగారు తాపడం పనులకు కళావరోహణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో దివ్య విమాన గోపురమునకు బంగారుతాపడం వేయుటకు సంకల్పించి బుధవారం గోపురమునకు కళావరోహణ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవస్థాన ప్రధానార్చకులు ఆధ్వర్యంలో, కార్య నిర్వహణాధికారి, అనువంశిక ధర్మకర్త సమక్షంలో వైభవంగా నిర్వహించారు. విశేషంగా గోపుర సుదర్శన చక్రమునకు నవకలశ స్నపనం గావించి గోపురమున ఆవాహిత దేవతలందర్ని కలశం నందు ఆవాహనం చేసుకున్నారు. బంగారు తాపడం పూర్తయిన తర్వాత పున:కుంభాభిషేకం చేపడతారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రానికి చెందిన కడెం చిట్టెమ్మకు రూ.60వేలు, తొర్పునూరి రాములుగౌడ్‌కు రూ.40వేలు, మార్గం జంగయ్యకు 27వేలు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు వర్కాల కుమార్‌గౌడ్, తొర్పునూరి రవిగౌడ్, పాక చిరం జీవిలు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొర్పునూరి బాబుగౌడ్, మల్లేశ్‌గౌడ్, కొత్తోజు కుమార స్వామి, మార్గం నర్సింహా, మొగుదాల రాములు, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి, ఉప్కాగుల శ్రీశైలం, ఎర్రసాని శ్రీను, బుడ్డ సురేశ్ పాల్గొన్నారు.



గౌస్‌నగర్‌లో ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని గౌస్‌నగర్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చందుపట్ల బ్యాంకు చైర్మెన్ మందడిలక్ష్మీనర్సింహారెడ్డి ప్రారంభించారు.గౌస్‌నగర్‌తో పాటుగా చీమలకొండూరు, చందుపట్ల, ఎర్రంబెల్లి, బండసోమవారం, వీరవెల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు సుబ్బారుమహేందర్, గంధమల్లవెంకటేశం, పెద్దింటి మల్లారెడ్డి, నల్లలక్ష్మి,శంకరయ్య, బ్యాంకు సీఈవో దంతూరి నర్సింహ,సిబ్బంది రాములు, నాగరాజు, నవీన్‌రెడ్డి, నరసింహ, హనీఫ్ సంజీవ పాల్గొన్నారు.



మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలో ఉన్న క్రీడాకారులుకు ఉపయోగపడే విధంగా మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు ద్యానబోయిన యాదగిరి,కవిడే సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండలపరిధిలోని ప్రొద్దటూర్ గ్రామంలో సంఘం జిల్లా మహాసభల ప్రచార కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు పల్సం శ్రీకాంత్,దండు వేణు,పెద్దబోయిన బీమరాజు,మల్లేష్,శ్రీకాంత్,సాయి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేసిన కార్మికులను తొలగించడం సరికాదని, వెంటనే కార్మికులను విధుల్లోకి తీసు కోవాలని కోరుతూ బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లా డుతూ 2019 నుంచి 2024 అక్టోబర్ 31 వరకు గ్రామపంచాయతీలో వివిధ విభాగాల్లో ఐదేండ్లుగా చాలీచాలని వేతనాలతో వెట్టిగా పనిచేసిన 9 మంది కార్మికులను తొలగించడంతో కార్మికులు కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వెంటనే ప్రభుత్వం కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో మామిడి లక్ష్మయ్య, తవిటి హరిబాబు,బుషిగంపర శివనారాయణ, మేడి ఎల్లమ్మ, కలువల రాములు, యాసగోవర్ధన్‌రెడ్డి,బొడ్డుసరిత, పెంటఅనిల్, గంధమల నరేష్ ఉన్నారు.

కులగణన సర్వే పనులు ప్రారంభం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సర్వే బుధవారం ప్రారంభమైంది. సర్వేకు సంబంధించి మొదటి దశలో 22 అన్ని గ్రామాలలోనూ 69 మంది సర్వే లో శిక్షణ పొందిన సర్వేయర్లు ప్రతి ఇంటికి తిరుగుతూ ఆ ఇంటిని లిస్టులో రాస్తూ స్టిక్కర్ అంటిస్తున్నారు తదుపరి దశలో స్టిక్కర్ అంటించిన ప్రతి ఇంటికి వెళ్లి వాస్తవ సర్వే షెడ్యూల్లో ఉన్న వివరాలు సేకరిస్తారు.పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలో ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ ఆర్థిక కులగణన సర్వే హౌజ్ లిస్టింగ్ సర్వే మొత్తం 41 బ్లాకులకు గాను 35 మంది ఎన్యూమరేటర్లు (వార్డు అధికారులు, ప్రభుత్వ అంగన్వాడీ టీచర్లు, తదితరులు) లను ఏర్పాటు చేసి ప్రారంభించారు.ప్రస్తుతం ఇండ్లు, కుటుంబాల సంఖ్య సర్వే చేసిన తదుపరి 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించి శనివారం.నుండి కుటుంబ సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి ,ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.

పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పండించే రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలోని నెమిలకాల్వ గ్రామ పరిధి లోని వెంకటేశ్వర శ్రీసాయి స్పిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.రూ.7500మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమండల ప్రత్యేక అధికారి జగన్నాథం, మార్కెట్ కార్యదర్శి వెంకట్ లక్ష్మీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

నవతెలంగాణ-మోత్కూర్



సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కోరారు. బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ కాలనీలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదన్నారు.ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చామన్నారు.ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొంది స్తామన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో జేఎంజే విద్యార్థులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలోని జేఎంజే పాఠశాలకు చెందిన విద్యార్థులు, 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్ సెలక్షన్స్ అండర్ 14 బాయ్స్, గర్ల్స్ విభాగంలో ఎంపికయ్యారు. నవంబర్ 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా కొంపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆరుగురు (6) విద్యార్థులు క్రీడలలో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులు జయ శ్రీ, నవ్య శ్రీ, తబస్సుమ్, వైష్ణవి, అనుశ్రీ, బాయ్స్‌లో నిఖిల్‌లకు, పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయ భార్గవి మద్దినేని, ఉపాధ్యాయులు సందీప్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



8న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

- సీఎం యాదాద్రి జిల్లా పర్యటన విజయవంతానికి సన్నాహాలు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి జిల్లాలో 8న తలపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డిల మూసీ పరివాహక ప్రాంత పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులతో పాటు అధికార యంత్రాంగం సన్నాహాలు ప్రారంభించింది.సీఎం జన్మదినోత్సవం పురస్కరించుకొని కుటుంబసమేతంగా తొలుత యాదగిరిగుట్టను దర్శించుకుంటారు.ఆలయ గోపురానికి సంబంధించిన బంగారు తాపడం పనులను పరిశీలిస్తారు. అనంతరం గుట్ట అభివృద్ధిపై, ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షిస్తారు. ఆ తర్వాత మూసీ పునరుజ్జీవ కార్యక్రమంలో భాగంగా కాలుష్య బాధిత రైతులు, కులవృత్తిదారులతో వలిగొండ మండలం సంగెంలో సమావేశమవుతారు. ఈ విషయంలో ప్రతి పక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టి వాస్తవ పరిస్థితులను రైతులకు తెలియజేయడమే లక్ష్యంగా సీఎం పాదయాత్రలో పాల్గొననున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకునిఈనెల 8న హెలిక్యాప్టర్ ద్వారా హైదరాబాదు నుండి సీఎం యాదగిరిగుట్టకు రానున్నారు.అందులో భాగంగా హెలిప్యాడ్ స్థల ప్రాంగణాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధికారులతో పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈనెల 5న రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి పర్యటన విషయాలు తెలుసుకోవడంతో పాటు ఆలేరులో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

మూసీ పరివాహక ప్రాంతాల పర్యటన

యాదగిరిగుట్ట దర్శనం అనంతరం మూసీపరివాహక ప్రాంతాలలో పర్యటిస్తారు. ఆ నది ప్రక్షాళనకు మద్దతుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా చైతన్యయాత్రలో సీఎం పాల్గొని పాదయాత్ర చేస్తారు.మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్రంలో జిల్లాలో రాజకీయం వేడెక్కిన సంగతి తెలిసిందే. మూసీ శుద్ధికరణకు అభ్యంతరం లేదని ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి.మూసీ బాధితులకు సుందరీకరణ పేరుతో ప్రజల గృహాలపై ఉక్కు పాదం మోపితే కోరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు.



పాదయాత్ర స్థలాన్ని పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

మూసీ పరివాహక పాదయాత్ర ప్రాంతాలను ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్‌రెడ్డి, వేములవీరేశం, బత్తులలక్ష్మారెడ్డి, కలెక్టర్ హనుమంతరావు ఈనెల 5 మంగళవారం పరిశీలించారు.సీఎం భీమలింగాన్ని దర్శించుకుని ధర్మారెడ్డి కాలువ వరకు 2.5 కి.మీ. పాదయాత్ర చేసేలా ప్రణాళిక రూపొందించారు. బొల్లేపల్లి-సంగెం సమావేశం నిర్వహించనున్నారు. మూసీ పరివాహక రైతులతో, కులవృత్తి దారులైన మత్స్య కార్మికులు, గీత కార్మికులు, రజక కార్మికులతో ముచ్చటిస్తారు.మూసీ పునర్జీవంపై వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు.

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి.

మూసీ పునర్జీవంతో పాటు మూసీ కారిడార్‌ను అభివృద్ధి చేస్తున్నారు. తొలిదశలో గండిపేట్ వినాయక సాగర్ నుంచి బాపు ఘాట్ వరకు ప్రక్షాళన చేయనున్నారు. ఆయా ప్రాంతాలలో పర్యాటక వ్యాపార వినోద విజ్ఞానకేంద్రాలుగా తీర్చిదిద్దుతామని సర్కార్ ప్రకటించింది.మూసీపై బిడ్జిలు అవసరమైన చోట నిర్మించాలని, బునాది గాని, ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాలువలు పూర్తి చేయాలని,వలిగొండ మండలం సంగెం భీమలింగాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని డిమాండ్ ప్రజల నుండి వచ్చే అవకాశముంది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

సంపూర్ణ స్వాతంత్ర్యం కమ్యూనిస్టుల నినాదం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

సంపూర్ణస్వాతంత్ర్యం కమ్యూనిస్టుల నినాదమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ విమర్శించారు. చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో రాయల్‌గార్డెన్‌లో బుధవారం 8వ మండల మహాసభ నిర్వహించారు.మండల మహాసభ ప్రారంభానికి ముందు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అశువులు బాసిన నాయకులను నివాళులర్పించి కమ్యూనిస్టు పార్టీ జెండాను జహంగీర్ ఆవిష్కరించారు. రొడ్డ అంజయ్యనగర్ సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రాంగణంలో చౌటుప్పల్ మండలం కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు 8వ మహాసభను ఎర్ర జండాలతో ఘనంగా అలంకరించారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య మహాసభను అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.దేశంలో మతోన్మాదబీజేపీ ప్రభుత్వం రాబోయే పార్లమెంటు సమావేశాలలో జమిలీ ఎన్నికల బిల్లు తీసుకొస్తుందన్నారు.మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మూడేండ్ల కార్యదర్శి నివేదికను చదివి వినిపించారు.రాష్ట్రంలో శాసన సభ ఎన్నికలు నిర్వహించుకోవడం ఆ రాష్ట్ర ఇష్టానికి భంగం కలిగించే పనిలో బీజేపీ ప్రభుత్వం కుట్ర పండుతుందని దుయ్యబటరు. అలాగే బిజెపి ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి పెట్రోల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచిందని ఈ భారం భారతదేశ ప్రజలు మోయలేకపోతున్నారని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఉన్న భూములు దేవదాయ శాఖకు సంబంధించిన భూములను ప్రభుత్వం లాక్కునే కుట్ర చేస్తుందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 12 నెలలు కావొస్తున్నా ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసి సుందరికరణ పేరుతో 1,50,000 కోట్లను దోచుకునే ప్రయత్నం చేస్తుందన్నారు.మూసీ సుందరీకరణ పేరుతో అక్కడ ఉన్న భూములను వ్యాపారవేత్తలకు ఇచ్చే ప్రయత్నం చేస్తుందని చెప్పారు.మూసీనదిని పరిశీలించడానికి వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నిజంగానే మూసీనదిని పునర్‌నిర్మించాలని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దోచుకుంటున్నట్టుగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,50,000 కోట్లను దోచుకునే ప్రయత్నంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ఎండి పాషా,బండారు నర్సింహ, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, చౌటుప్పల్ పట్టణ నూతన కార్యదర్శి గోశిక కర్నాకర్, మండల కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, తడక మోహన్, చీర్క సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, నూతనంగా ఎన్నికైన 16 గ్రామ కమిటీల కార్యదర్శులు, అనుబంధ సంఘాల కార్యదర్శులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జక్కిడి ప్రతాప్‌రెడ్డి ఆశయ సాధన కోసం పనిచేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

అమరజీవి జక్కిడి ప్రతాప్‌రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో నూతనంగా నిర్మించిన జక్కిడి ప్రతాప్‌రెడ్డి స్మారక భవనాన్ని ప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం జహంగీర్ మాట్లాడారు. ప్రతాప్‌రెడ్డి ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) బలోపేతానికి ఎనలేని కృషిచేశారని కొనియాడారు.పేదల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. 18 సంవత్సరాలు సింగిల్‌విండో చైర్మన్‌గా ఉండి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసిన గొప్ప వ్యక్తి ప్రతాప్‌రెడ్డి అన్నారు.రానున్న ప్రతాప్‌రెడ్డి వర్ధంతి రోజున ఈ భవనంలో జనరిక్ మెడికల్‌హాల్‌ను ప్రారంభించనున్నట్టు తెలిపారు. పేదలు, పార్టీ శ్రేణులకు 50శాతం సబ్సిడీతో మందులు అందజేయనున్నట్టు తెలిపారు.60 ఏండ్లు నిండిన పూర్తి పార్టీ సీనియర్ కార్యకర్తలకు ఉచితంగా మందులు పంపిణీచేసేందుకు ముందుకు వచ్చిన ప్రతాప్‌రెడ్డి కుమారుడు కొండల్‌రెడ్డిని అభినందించారు.భవనం నిర్మించిన కొండల్‌రెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధలు అభినందించారు.పార్టీ మండలకార్యదర్శి గంగదేవి సైదులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహ, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, ప్రతాప్‌రెడ్డి సతీమణి పూలమ్మ, కుటుంబ సభ్యులు జెజె.రెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, నాయకులు ఆకుల ధర్మయ్య, చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, తడక మోహన్, రాగీరు కిష్టయ్య, జక్కిడి రాంరెడ్డి, బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొంతం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మూసీనది పునరుజ్జీవనంతోనే ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమం సాధ్యం




నవతెలంగాణ-వలిగొండ రూరల్

కాలుష్య కాసారంగా మారిన మూసీ నది ప్రక్షాళన పునరుజ్జీవనంతోనే ప్రజల ఆరోగ్యం, సంక్షేమం,కులవృత్తులు, రైతుల అభివృద్ధి సాధ్యమౌతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సంగెం సమీపంలోని భీమలింగం కాల్వ కత్వా వద్దనుంచి ముఖ్యమంత్రి 8వ తేదీ శుక్రవారం మూసీనది ప్రక్షాళన పునరుజ్జీవన పాదయత్రా సందర్భంగా పాదయాత్ర చేసే మార్గంతోపాటు, వివిధ కులవృత్తులతో నిర్వహించే బహిరంగ సమావేశ ప్రాంగణంలో చేపుడుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.40 ఏండ్లుగా మూసీనది నిర్లక్ష్యానికి గురైందని, మూసీ నది పరివాహక ప్రాంతంలోని పరిశ్రమలు విడుదల చేసే విషరసాయనాలు మూసీలో కలిసిన కాలుష్య జాలాలతో రైతులు పండించే పంటలు, కూరగాయలు, మూసీనదితో పాటు మూసీ నీటితో నిండే చెరువుల్లో పెరుగుతున్న చేపలు విషతుల్యంగా మారి ప్రజల ఆరోగ్యాలకు హనికల్గిస్తున్నాయని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన, పునరుజ్జీవనం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాదయాత్రతో ప్రజలను నేరుగా కలిసి మూసీ కష్టాలను స్వయంగా తెలుసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం మూసీ నదిని పునరుజ్జీవనం కోసం ప్రజలను నేరుగా కలిసి మూసి వల్ల ప్రజలకు కలిగే కష్టాలను స్వయంగా తెలుసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం పాద యాత్ర చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, రాచకొండ పోలీస్ కమీషనర్ సురేంద్రబాబు, భువనగిరి డీసీపీ రాజేశ్‌చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, ఏసీపీ మధుసూదన్‌రెడ్డి,ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్, అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా కోట రామచంద్రారెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భూదాన్ పోచంపల్లి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మంగళవారం మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో నిర్వహించిన మండల 8వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ బుధవారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ మండల మహాసభలో మూడేండ్లేగా పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాల గురించి చర్చించుకొని ఇంకా మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో నిర్వహించే ప్రజా ఉద్యమాల కర్తవ్యాలను రూపొందించామన్నారు.మహాసభలు సందర్భంగా గౌరెల్లి భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి లేదా ప్రస్తుత బహిరంగ మార్కెట్‌లో ఉన్న రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు.పిల్లాయిపల్లి కాలువను పూర్తిస్థాయిలో పూర్తిచేసి కాల్వలపై ఆయా గ్రామాల్లో బిడ్జిలను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టం పరిహారం చెల్లించాలని, సన్నరకం వరి ధాన్యంతో పాటు దొడ్డురకం ధాన్యానికీ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.మూసీ ప్రక్షాళన చేపట్టి విషకాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణాజలాలను అందించాలని, ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల మధ్యన ఉన్న లింకురోడ్లను వెంటనే పూర్తి చేయాలని, ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులను నడపాలన్నారు.స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మండలంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హత కలిగిన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని కోరారు. అనంతరం 13 మందితో నూతన మండల కమిటీని ఆరుగురితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నారని మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా కోట రామచంద్రారెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, కమిటీ సభ్యులుగా నెలికంటి జంగయ్య , కలుకూరి భిక్షపతి, నోముల కృష్ణారెడ్డి, పత్తి భిక్షపతి, కోట అశోక్, సామ జంగారెడ్డి, బోయపల్లి పుష్పలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.



సమగ్ర సర్వేలో వివరాలు పూర్తిస్థాయిలో పొందుపర్చాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేలో మండలంలోని గ్రామాలలో, ఆయా కుటుంబాలకు చెందిన వివరాలు, పూర్తి స్థాయిలో పొందుపర్చాలని ఎంపీడీవో సత్య ఆంజనేయప్రసాద్ ఎన్యుమరేటర్లకు సూచించారు. మండలంలోని మంతపురి, శర్బనాపురం గ్రామాలలో బుధవారం ఇంటింటి సర్వే పనులను పరిశీలించారు. గ్రామాలలో పలు కుటుంబాలకు చెందిన సభ్యులను కలిశారు. వివరాలు అడిగి తెలు సుకున్నారు. మండల కేంద్రంలో, మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ఉపాధ్యాయులు భోజనం విరామణ అనంతరం నిర్వహించారు.ఒక్కో ఎన్యూమరేటర్‌కు 200 కుటుంబాల చొప్పున కేటాయించారు.సొంతిండ్లు,చేస్తున్న పని, ఆస్తి వివరాలు,కుటుంబాలు స్థానికంగా లేనివారి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్థానికంగా నమోదు చేసుకుంటారా, లేదా ఉన్నచోట చేసుకుంటారా అని అడిగారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి గోపాల్, పంచాయతీ సెక్రెటరీలు, ఎన్యుమరేటర్లు,ఉపాధ్యాయులు,జీపీ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా ఉన్న రోడ్డు గుంతలను వెంటనే పూడ్చాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామ మెయిన్ రోడ్డు మూలమలుపులో మిషన్ భగీరథ పైపు లీకై గుంట ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే గుంటలను పూడ్చాలని సీపీఐ(ఎం) పాటిమట్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిరసన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పార్టీ మండల కార్యదర్శి గుండువెంకటనర్సు మాట్లా డుతూ. మిషన్ భగీరథ పైపు లీకై నీరు వృథాగా పోవడమేకాక, గుంట ఏర్పడి, మెయిన్ రోడ్డు మూలమలుపు కావడంతో, తిరుమలగిరి, మోత్కూర్ హైదరా బాద్‌కు ఎక్కువగా వాహనాలు వెళ్తుంటాయన్నారు.గుంత ఉండడంతో పక్కకు వెళ్లలేని పరిస్థితిలో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ఏడాదికాలంగా మోత్కూర్ ఖప్రాయపల్లి రోడ్డు నిర్మాణపనుల జాప్యంతో చాలామందికి ప్రమాదాలు జరిగాయన్నారు. ఒక్కరిద్దరూ చనిపోయినా ఇప్పటికి రోడ్డు పనులు పూర్తి కాలేదన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, సీనియర్ నాయకులు రాచకొండ కనకయ్య, దొండ నాగరాజు, మెతుకు సాయిలు, బండి రవి, అన్నవరం రమేష్, రాచకొండభద్రమ్మ, చల్లబుచ్చమ్మ, శీలఅంజమ్మ పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలపై రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్ సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ మమత సైబర్‌క్రైమ్ జరిగే విధానం గురించి విద్యార్థులకు తెలిపారు.సైబర్ ఉచ్చులో చిక్కుకోకూడదని, జాగ్ర త్తగా ఉండాలని విద్యార్థులకు తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగినట్టయితే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని చెప్పారు.సీఐ మన్మథ్‌కుమార్, ఎస్ఐ యాదగిరి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో నిత్యం జరుగుతున్న అరాచకాలు, విచ్చలవిడిగా మత్తుపదార్థాలకు బానిసలవుతున్న యువత గురించి ఆందోళన వ్యక్తంచేశారు.అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో 100కు ఫోన్ చేయాలని తెలిపారు. పాఠశాల ఛైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో అవగాహనా సదస్సు నిర్వహించినందుకు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

ప్రభుత్వం సబ్సిడీద్వారా అందించేఎరువులు,విత్తనాలను,రుణాలను పొందుటకు ప్రాథమికవ్యవసాయసహకరసంఘంబ్యాంకులనురైతులందరూ సద్వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నూతనంగా నిర్మించిన బ్యాంక్ భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులో సభ్యత్వం ఉన్న రైతు ఎవరైనా మృతి చెందినట్లయితే వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం బ్యాంకు ద్వారా అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఓ శ్రీధర్ గుండాల,మోత్కూర్, అడ్డగూడూర్ మండలాల బ్యాంక్‌ల చైర్మెన్లు భిక్షం, వెంకటేశ్వర్లు,నిరంజన్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ గంధమల్ల జహంగీర్, మోత్కూర్ సీసీబ్యాంక్ మేనేజర్ అమరేందర్‌రెడ్డి, సీఈఓ యాస కిరణ్‌రెడ్డి,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్‌మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ ప్రజాప్రతినిధి జె నగేష్, డి.నర్సింహాచారి, డైరెక్టర్లు నోముల వెంకట్‌రెడ్డి, తండ నరసింహ, పంజాల వెంకటేష్, రామచంద్రు, పుట్ట నిర్మల, ఎగిరి యాదగిరి, బొడిగె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ డివిజన్ 327 యూనియన్ అధ్యక్షునిగా ఆంజనేయులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యుత్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షునిగా వై.ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సంఘం జిల్లా సెక్రటరీ ఎం సురేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన నూతన కమిటీ ఎన్నుకున్నారు. సెక్రెటరీ పి.రాజేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్‌కె.అబ్దుల్లా పాషా, కోశాధికారిగా పి.హరికిషన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అమర్‌కుమార్, జి ముత్తయ్య, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, సత్తార్, పాండురంగా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా కార్యక్రమాలు చేపడుతున్న గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అని పలువురు బీసీ మహిళ నాయకులు అన్నారు. బుధవారం స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద బీసీ మహిళలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బీసీలకు కల్యాణలక్ష్మీ పథకం ద్వారా బీసీ మహిళ వివాహాల సమయంలో వంట సామగ్రిని ఉచితంగా ఇవ్వడం, ఈశ్వరబంధం కార్యక్రమం ద్వారా ఇంట్లో ఎవరైనా చనిపోతే అంత్యక్రియల నిమిత్తం వైకుంఠ రథాన్ని పంపడం, కుటుంబసభ్యులకు భోజనం అందించడం వంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. కరోనా సమయంలో మందులను,కూరగాయలను, సరుకులను అందించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. అలాంటి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిపై ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో దొనేటిరాధా, నాగలక్ష్మీ, మణెమ్మ, ఎల్లమ్మ లక్ష్మీ, సౌజన్య, మట్టమ్మ, పుల్లమ్మ, లింగమ్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మూసీ పక్షాళన చేయగలదా ?

- మురికినీరు కంపుతో బతకలేకపోతున్నామంటున్న జనం

వేరె పంటలు పండవు.. పండుతున్న వరిధాన్యానికి గిట్టుబాటు ధర రాదు, బోనస్ లేదు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



విషపూరితమైన మూసీ నీటిని పక్షాళన చేసి పరిహారక ప్రాంత ప్రజలు ఆకాంక్ష పాలకులు ప్రభుత్వాలు మారినా ప్రజల ఆకాంక్ష మాత్రం తీరలేదు. గత్యంతరం లేని పరిస్థితిలో మూసీమురికి నీటిని అన్నదాతలు సాగునీటి కోసం వాడుకుంటున్నారు. దాదాపు రెండు లక్షల ఎకరాల వరకు మూసీ నీటితో సాగవుతున్నాయి. పంటలు సాగవుతున్నాయి. పంటలు సాగు అవుతున్నప్పటికీ అందులో కూడా విషం నిండి ఉంది.దానివల్ల పంటలలో దిగుబడి రాదు .మూసీ నీటితో పండిన పంట నాణ్యతలో కూడా తేడా ఉంటుంది.తద్వారా గిట్టుబాటు ధర అంతంత మాత్రమే మూసీ శుద్ధికరణ, సుందరీ కరణ.పూర్తిస్థాయిలో జరిగితే మూసీప్రాంతప్రజలకు మేలు జరుగుతుంది

మూసీ భరించలేనంత వాసన

మూసీ నది ఉమ్మడి నల్గొండ జిల్లాలో పోచంపల్లి మండలం నుంచి ప్రారంభం వందలాది పరిశ్రమలు రసాయనాలతో కూడిన వృథా నీరు,సుమారు లక్షల జనాభా,డ్రయినేజీ వాటర్ మూసీలో కలుస్తుండడంతో కంపు వాసన . ఈ వాసన వల్ల మూసీపరిహారక ప్రాంతంలో ఉన్న ప్రజలు వాసన భరించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూసీ ద్వారా అనేక రకాల వ్యాధులు

మూసీ నీటి ద్వారా అనేక రకాల వ్యాధులు బారిన పడుతున్న ప్రజలు రోజురోజుకు మూసీ నది వివిధ రకాల పరిశ్రమలు రసాయనాల నీరు ఇందులో కలవడం వల్ల విషపూరితమై దుర్వాసనతో పాటుగా అనేక రకాల కిడ్నీ ఊపిరితిత్తులు చర్మవ్యాధులు గుండె సంబంధితవ్యాధులు సంభవిస్తున్నాయి. ఈ దుర్వాసన నుంచి ఎప్పుడు విముక్తి కలుగుతుందోనని ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న పరిస్థితి.మూసి నీరును త్రాగేవారు సుమారు 40 ఏండ్ల కింద మూసీ నది నీరు తాగే వాళ్లం. నదిలో స్థానాలు చేసే వాళ్ళమని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు .హైదరాబాద్ జంట నగరాలు లక్షలాదిమంది జనాభా పెరిగిపోవడం డ్రయినేజీ వల్ల కలుషితమైన వాటర్ మూసీలో కలవడం పరిశ్రమల నుండి వెలుబడిన రసాయన వ్యర్థ రసాయనాలు మూసిలో కలుస్తున్నాయి.

మూసీ శుద్దీకరణతో పాటు సుందరీకరణ చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు కొండమడుగు నర్సింహ



కలుషితమైన మూసీని శుద్ధికరణతో పాటు సుందరీకరణ చేస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. 40 ఏండ్లకింద తాగునీటి అవసరాలకు ఉపయోగపడిన మూసీ నేడు మురికికూపంగా ఎలా మారిందో పాలకులే సమాధానం చెప్పాలి,104 దేశాలలోని 258 నదులపై సైంటిస్టులు చేసిన పరిశోధనాల్లో ప్రమాదకరంగా నదులలో మూసీ 22వ స్థానంలో ఉంది.

సుందరీకరణ చేయడం మంచి ఆలోచన

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు-సామ మధుసూదన్‌రెడ్డి



మూసీనది సుందరీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ఆలోచన చేసింది.పరిశ్రమలు రసాయనాల వ్యర్థాలను మూసీ లోకి వదలడం మంచిది కాదు .ప్రభుత్వం డ్రయినేజీ ట్రీట్మెంట్ చేయాల్సిన అవసరం ఉంది.ప్రస్తుతంమూసీ విషతుల్యమైన పరిస్థితిలో భూమి గాలి నీరు కాలుష్యం ఏర్పడి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పంటలు పండక రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు.

మూసీ ప్రక్షాళన అత్యంత అవసరం

పగిళ్ల లింగారెడ్డి



మూసీనది నీటి ప్రక్షాళన అత్యంత అవసరం. లేకపోతే భవిష్యత్‌లో పరివాహక ప్రాంతంలో జీవించడానికి నిషేధిత స్థలంగా మారుతుంది.మూసీప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ముందస్తుగానే ఇండ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు జీవనోపాధికి అవసరమైన ఆర్థిక సహకారం ప్రభుత్వం అందించాలి.

మూసీ సుందరీకరణను స్వాగతిస్తున్నాం

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి



మూసి సుందరీకరణను స్వాగతిస్తున్నాం. మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంత రపజలకు సాగునీరం దిస్తామంటే తాము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం. పేద ప్రజలు ఇండ్లు కోల్పోవడం వారికి ప్రత్యయం ఇండ్లు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలి. మూసీ ప్రక్షాళన చిత్తశుద్ధితో జరగాలి.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యమును కొనుగోలు చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-మునుగోడు



ధాన్యంను విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం ను పరిశీలించి రైతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు . రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే రికార్డులు నమోదు చేసుకొని రోజువారీగా తేమశాతాన్ని పరిశీలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్ లో ఉన్న కార్తికేయ, బాలాజీ కాటం మిల్లులను పరిశీలించారు. పత్తిని అమ్ముకునేందుకు వచ్చిన ట్రాక్టర్లలలోని పత్తిని తేమా శాతం మిషన్ తో పరిశీలించారు. 11 శాతం తేమ శాతం ఉన్న 7100 మాత్రమే మద్దతు ధర ఇస్తున్నారని కలెక్టర్కు తెలియజేశారు. మద్దతు ధరలో రైతును మోసం చేయకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం గిట్టుబాటు ధర కల్పించాలని అధికారులకు సూచించారు. కౌలు రైతులు తమ పత్తిని అమ్ముకునేందుకు కౌలు కార్డు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో సంబంధిత అధికారికి కలెక్టర్ ఫోన్ ద్వారా విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందే మండలంలోని గూడపూర్ గ్రామంలో గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను తనిఖీ చేశారు . కలెక్టర్ ఇంటింటికి వెళ్లి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా ఇండ్ల జాబితా తయారీలో పాటించిన అంశాలు, పూరించిన ఖాళీలు, ఎన్యుమరేషన్ బ్లాక్ కోడ్, మండలం సంఖ్య అన్నింటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు తహసిల్దార్ నరేందర్, ఎంపీడీవో విజయ్ భాస్కర్, ఆర్ ఐ నాగరాజ్ , వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పత్తి,వరి తేమతో నిమిత్తం లేకుండా కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



ప్రభుత్వం వరి, పత్తి తేమతో నిమిత్తం లేకుండా కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించాలని,వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సీఎం రేవంత్ ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తామనిచెప్పడంతో పాటు, సన్న వడ్లు పండించిన వారికి క్వింటాలకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతాంగం సన్నవడ్లు ఎక్కువగా సాగు చేశారన్నారు. వారికి బోనస్ 500 రూపాయలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలలో దళారుల బెడద లేకుండా చూసి మద్దతు ధర ఇవ్వాలని వరి తేమ శాతం లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల ముందు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేశారు కానీ 18 వేల కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రైతు భరోసా కిందఎకరానికి రూ.15వేలు ఇస్తామని చెప్పిప్రభుత్వం మాట తప్పిందని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు. పత్తి రంగు మారిందని రైతులను మోసం చేస్తూ దళారులు ఊర్ల మీద ఎగబడి డిజిటల్ కాంటాలు పెట్టి తూకాలలో మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని అందుకే పత్తిని రంగు మారిన అన్ని రకాల పత్తిని తీసుకుని మద్దతు ధర కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మిర్యాల భరత్, మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, చండూరు మండల కార్యదర్శి జెర్రి పోతుల ధనంజయ, మునుగోడు మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను, యాట యాదయ్య, పగిల్ల మధు, రాజయ్య , డీవై ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి, పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లలతో మత్స్యకారులకు ఉపాధి

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడానికే ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి,మత్స్యశాఖ జిల్లా అధికారి చరిత అన్నారు. బుధవారం పెద్దవూర మండలలోని శిరసనగండ్ల గ్రామం లోని ఊర చెరువులో ఉచిత చేపపిల్లల విడుదల చేసి మాట్లాడుతూ జిల్లాలో నిండిన అన్ని చెరువులు, కుంటల్లో ఉచిత చేప పిల్లలను పోయనున్నట్లు తెలిపారు.ఊర చెరువులో 1.20 లక్షల రవ్వ, పాంప్లెంట్స్, వంటి చేపపిల్లలు చెరువులో విడుదల చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, పెద్దగూడెం మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు చామల సువర్ణ,జిల్లా నాయకులు యడవెల్లి దేవేందర్ రెడ్డి, రాజ శేఖర్ శర్మసొసైటీ చైర్మెన్ మర్రి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దు

మండలంలో రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యాడ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోని మద్దతు ధర పొందాలని సూచించారు. ఆఏ గ్రేడ్ రకానికి రూ.2320, బీ గ్రేడ్ కు రూ.2,300 తో పాటు రూ.500 బోనస్ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మెన్ చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, కర్నాటి నర్సింహా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అబిడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పబ్బుయాదగిరి, మండల మహిళా అధ్యక్షురాలు చామల సువర్ణ, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ సరోజ పావని, ఏఓ సందీప్ రెడ్డి, సీఈఓ వాడిరెడిడ్డి వెంకట్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వూరే వెంకన్న, లక్షమయ్య, పాల్గొన్నారు.

పట్టణ మహాసభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



ఈనెల 8 న నకిరేకల్ పట్టణంలోని కె.ఆర్ ఆడిటోరియంలో జరిగే సీపీఐ(ఎం) పట్టణ మహాసభను జయప్రదం చే యాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. బుధవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మహాసభకు పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి హాజరుకానునట్టు చెప్పారు. ఈ మహాసభలో గత మూడేళ్లలో నిర్వహించిన ప్రజా ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సక్రమంగా అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, నాయకులు సిహెచ్. నాగమణి, వంటపాక కృష్ణ , బహు రోజు ఇందిర, తడిసిన శ్రీనివాస్ రెడ్డి, పన్నాల శశికళ, గింజల లక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రాజపేట ఆస్పత్రి పనితీరుపై డిప్యూటీ డీఎంహెచ్ఓ విచారణ

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన ధర్మశైలజ డెలివరీ విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసి, పట్టించుకోని రాజపేట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తీరుపై విచారణ చేపట్టామని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోధ బుధవారం తెలిపారు. కొన్ని రోజులుగా పత్రికలో ప్రచురితమై, న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో బాధితురాలు ధర్మశైలజ వినతి త్రం అందజేయగా వైద్యాధికారి మనోహర్ సూచనల మేరకు డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద చల్లూరులో ధర్మ శైలజ వద్దకు వెళ్లి విచారణ జరిపారు. వివరాలు నమోదు చేసుకున్నారు జిల్లా వైద్యాధికారికి, కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. కాగా తనను అవమానపరిచే విధంగా, తన సమస్య చిన్నది అన్నట్లుగా, తప్పు చేసిన వారిని వెనుకేసుకుంటూ విచారణకు వచ్చిన డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద వ్యవహరిస్తూ మాట్లాడారని బాధితురాలు ధర్మశైలజ విలేకర్లతో వాపోయారు. తాను పడుతున్న ఇబ్బందులను, అవమానాలను సులువుగా తీసుకోవాలని రాజపేట ఆస్పత్రి సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద చెబుతూనే తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తూ, అనవసరంగా ఫిర్యాదులు చేస్తున్నావని తనను అన్నట్లు ధర్మశైలజ చెప్పారు.మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా తనకు, తన బాబుకు వైద్య సేవలు అందలేదని, జనన ధ్రువీకరణ పత్రం, మేల్ ఫిమేల్ ఎంట్రీ మొత్తం తప్పుల తడకగా రాజపేట ఆసుపత్రి వారు కంప్యూటర్‌లో నమోదు చేయగా ఇప్పటివరకు న్యాయం జరగకపోగా వైద్యశాఖ నుండి పరోక్షంగా బెదిరింపులు వస్తున్నాయని ఈనెల 8వ, తేదీన ముఖ్యమంత్రిని కలిసే ప్రయత్నం చేస్తానని లేనిపక్షంలో వచ్చే సోమవారం కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. తనకు జరిగిన అన్యాయాన్ని, విచారణ వివరాలపై కలెక్టర్ స్పందించాలని న్యాయం చేయాలని కోరనున్నట్లు బాధితురాలు చెప్పారు.

ప్రజలు అంగడిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాన -చిట్యాల

అన్ని వర్గాల ప్రజలు నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంగడిని సద్విని యోగం చేసుకోవాలని తాళ్ల వెల్లంల గ్రామ మాజీ సర్పంచ్ జనగామ రవీందర్ గౌడ్ అన్నారు. గ్రామంలో బుధవారం గ్రామస్తులు కలిసి ఏర్పాటుచేసిన అంగడి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మాజీ సర్పంచ్ జనగామ రవీందర్ మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన అంగడిలో కూరగాయలు, మూగజీవాలు, అన్ని రకాల వస్తువులు లభిస్తాయన్నారు. చుట్టుపక్క గ్రామాల రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగడిని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి లక్ష్మయ్య, అజయ్ కుమార్ రెడ్డి, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

షరతుల్లేకుండా సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వాలి

- రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

షరతుల్లేకుండా సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్నధాన్యాన్ని రైతులు కేవలం మిల్లుల వద్దనే అమ్మే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఐకేపీకేంద్రాలు మార్కెట్లలో అమ్మినవారికి బోనస్ ఇస్తామని మెలిక పెట్టడం రైతులను మోసగించడమేనని అన్నారు. రైతు భరోసా రూ. 7,500 ఎకరానికి ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం వానాకాలం సీజన్ ముగిసిపోతున్న ఇంతవరకు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. రైతులు సగటున ఎకరానికి 30 క్వింటాళ్ల ధాన్యం పండిస్తున్నారని దీనికి బోనస్ 15000 ఇవ్వాల్సి ఉంటుందని రైతు భరోసా ఇవ్వలేని ప్రభుత్వం బోనస్ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. రైతులంతా ఎమ్మెల్యేలు మంత్రులను ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రైతులంతా పార్టీలకతీతంగా ఏకలాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీసి తమకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ 46శాతం మందికి కూడా దక్కలేదని, మిగతా రైతులకు 100శాతం రుణమాఫీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, మార్కెట్ డైరెక్టర్ జగదీష్, మాజీ సర్పంచ్ రవీందర్ పాల్గొన్నారు.

రైతులందరికీ బోనస్ అందించాలి : మహబూబ్‌అలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



సన్నరకం ధాన్యం అమ్ముకున్న రైతులందరికి బోనస్ ఇవ్వాలని కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ మహబూబ్‌అలీ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రాజీవ్‌భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐకేపీల్లో సన్న రకం ధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అక్కడ తేమశాతం 11శాతం ఉండాలనే నిబంధనలను పెట్టడం వల్ల రైతులకు ఇబ్బందిగా మారిందన్నారు. సన్న రకం ధాన్యాన్ని కోసిన వెంటనే రైతులు మిల్లులకు తరలించి అమ్ముకుంటున్నారని, తేమ శాతం 25 నుంచి 30శాతం ఉంటేనే ధాన్యం బియ్యంగా మారే అవకాశం ఉంటుందని, అందుకే మిల్లర్లు అలాంటి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల రైతులకు బోనస్ అందకుండా పోతుందని, మిల్లుల్లో అమ్ముకునే ధాన్యానికి కూడా బోనస్ అందించాలని కోరారు. ప్రధానంగా మహింద్రచింట్లు ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయడం లేదని ప్రభుత్వం, అధికారులు రైతులకు అవగాహన కల్పించకపోవడంతో కొంత మేరకుఈ ధాన్యాన్ని పండించారని చెప్పారు. ఇప్పుడు ధాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వచ్చే యాసంగిలో ఇలాంటి ధాన్యాన్ని సాగు చేయకుండా ముందస్తుగానే రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సన్నరకం ధాన్యాన్ని ఐకేపీలో అమ్మేందుకు రైతులు ముందుకు రావడం లేదని, దీని వల్ల జనవరి నుంచి రేషన్‌షాపుల్లో తెల్లరేషన్‌కార్డు లబ్ది దారులకు సన్న బియ్యం ఎలా అందిస్తారని ప్రశ్నించారు. మిల్లుల వద్ద సన్న బియ్యాన్ని కొనుగోలు చేసి పంపిణి చేయాల్సి ఉంటుందని, ఇది ప్రభుత్వానికి ఎంతో భారమని చెప్పారు. ప్రభుత్వం ప్రణాళికతో సన్న రకం ధాన్యానికి బోనస్ ఇచ్చి ఆదుకోవాలని, ఆ సన్న బియ్యాన్ని తీసుకోని రేషన్‌షాపుల ద్వారా పంపిణి చేయాలన్నారు. సమావేశంలో కిసాన్‌సెల్ నాయకులు వెంకటేష్‌గౌడ్, పల్లా వెంకటయ్య కిరణ్‌లు పాల్గొన్నారు.

తొమ్మిది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన రామన్నపేట చిన్నోడు

- ఉద్యోగాల సాధనలో తనకు తానే పోటీ.. కురిసిన ప్రశంసల జల్లు

నవతెలంగాణ-రామన్నపేట



తనకు తానే పోటీపడుతూ 9 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి శభాష్ అనిపించుకుంటున్న రామన్నపేట చిన్నోడు. రామన్నపేట మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ అధికారి, వంజరి సంఘం ట్రస్ట్ సాల్వేర్ సత్యనారాయణ కుమారుడు సాల్వేర్ సాల్వేరు సాయిచరణ్ కేంద్ర ప్రభుత్వ సర్వీస్ అయిన సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూనే ఇతర ఉన్నత ఉద్యోగులపై దిష్టి సాధించారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా తొమ్మిది ప్రభుత్వ కొలువులు సాధించి నేటి యువతకు స్ఫూర్తిదాయకుడిగా నిలిచారు.చిత్తశుద్ధి, ఏకాగ్రత, సాధించాలనే పట్టుదల ఉంటే సాధ్యమవుతుందని పేర్కొంటాడు సాయిచరణ్. ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ గెజిటెడ్ పోటీ పరీక్షల్లో 450 మార్కుల గాను 423 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు, మల్టీ జోనల్ -2లో మూడవ ర్యాంకు సాధించి, డివిజనల్ అకౌంట్ ఆఫీసర్‌గా ఉద్యోగం సంపాదించారు.

ఆయన సాధించిన ఉద్యోగాలు..

2016 గేట్ క్వాలిఫైడ్ అయ్యి ఆర్ఆర్‌బీపీఓగా ఉద్యోగం సాధించారు. 2017లో యూపీఎస్సీ సీఏపీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా, 2019లో ఆర్బీఐ గ్రేడ్‌బీ లో ఇంటర్వ్యూకు అటెండ్ అయ్యి, 2018లో సెబి (స్టాక్ ఎక్స్చేంజ్ బోర్డ్) గ్రేడ్ ఏ అసిస్టెంట్‌గా ఇంటర్వ్యూ హాజరయ్యారు. 2018లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా రాష్ట్రంలో 28వ ర్యాంకు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షల్లో రాష్ట్రస్థాయి 65వ ర్యాంకు, 2018లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో ఉద్యోగం, 2018లో అలహాబాద్ బ్యాంక్‌లో పీఓగా, 2018లో సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా, కేంద్ర ప్రభుత్వ సర్వీస్‌లో చేరి సంవత్సరాలు ఉద్యోగ బాధ్యత నిర్వహించారు. ఎస్ఎస్సి సిజిఎల్ కు 2022లో సెలెక్టెడ్ అయినా ఉద్యోగంలో చేరలేదు. ఈఎస్ఐ కార్పొరేషన్‌లో సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా పని చేస్తూ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ గెజిటెడ్ పోస్టుకు జూన్ 30,2024 న జరిగిన ఉత్తీర్ణత సాధించారు.ఓపెన్ కేటగిరీలో 1,16,000 మంది అప్లై చేసుకోగా, మల్టీ జోన్ 2లో కేవలం ఆరు పోస్టులు మాత్రమే ఉండగా అందులో విజయం సాధించారు. సాయిచరణ్‌కు రామన్నపేట పట్టణంలో ప్రశంసల జల్లు కురిసింది.

చెకుముకి సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దామరచర్ల

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సంబరాలు పోస్టర్‌ను బుధవారం స్థానికంగా మండల విద్యాధికారి బాలాజీ నాయక్ ఆవిష్కరించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ సెకండరీ స్థాయి విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొ ందించుటకు చెకుముకి టాలెంట్ టెస్టులు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. నవంబర్ 7న పాఠశాల స్థాయిలో 8 ,9 , 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహి స్తానన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానో పాధ్యాయులు బండ వెం కటరెడ్డి, కోలా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పులగం రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు 2,7446దరఖాస్తులు

- 2019లో తుది జాబితా 20888 ఓటర్లు.
- భారీగా పెరిగిన దరఖాస్తుల సంఖ్య
- ఇంకా మిగిలే ఉంది పరిశీలన

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీకాలం మార్చి 29,.2025 పూర్తి కానుంది.దీంతో ఆస్థానం ఎన్నికల నిర్వహణకు ఓ జాబితా రూపొందించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూలు ప్రకటించింది.ప్రకారం ఓటర్ల నమోదు క్రమం సెప్టెంబరు 30 నుంచి ప్రారంభం కాగా.. నవంబర్ 6 బుధవారం వరకు అవకాశం కల్పించారు. ఈ క్రమంలో 12 జిల్లాలు 191 మండలాల్లో అర్హులైన ఉపాధ్యాయులు ఓటు హక్కుఫారం 18, 19 ద్వారా నమోదు చేస్తున్నారు. ఆరవ తేదీ 7 గంటల వరకు 27446 ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

వచ్చిన దరఖాస్తులు ఇలా...

సిద్దిపేట జిల్లాలో నాలుగు మండలాల గాను 183, నల్లగొండ 33 మండలాల పరిధిలో 5191, సూర్యాపేట 23 మండలాల పరిధిలో 2829, యాదాద్రి భువనగిరి జిల్లా 17 మండలాలుపరిధిలో 1662, జనగాం జిల్లా పరిధిలో 12 మండలాల్లో 1021, మహబూబాబాద్ జిల్లాలో18 మండలాకు1473, వరంగల్ జిల్లా పరిధిలో 13 మండలాల్లో 2470, హనుమకొండ జిల్లాలో 11 మండలాకు చెందిన 5333, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏడు మండలాల్లో 340 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 మండలాల కాను 2125 మంది, ఖమ్మం జిల్లాలో 21 మండలకు గాను 4174, ములుగు జిల్లాలో 9 మండలాకు గానూ 845 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 191 మండలాల్లో. 27446 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

2019లో తుది జాబితా 20888 ఓటర్లు

సిద్దిపేట జిల్లాలో నాలుగు మండలాల గాను 163, నల్లగొండ 33 మండలాల పరిధిలో 3859, సూర్యాపేట 23 మండలాల పరిధిలో 2183, యాదాద్రి భువనగిరి జిల్లా 17 మండలాలుపరిధిలో 1296, జనగాం జిల్లా పరిధిలో 12 మండలాల్లో 897, మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాకు 1087, వరంగల్ జిల్లా పరిధిలో 13 మండలాల్లో 805, హనుమకొండ జిల్లాలో 11 మండలాకు చెందిన 4315, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏడు మండలాల్లో 162 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 మండలాల కాను 2043 మంది, ఖమ్మం జిల్లాలో 21 మండలకు గాను 3634, ములుగు జిల్లాలో 9 మండలాకు గానూ 464 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 191 మండలాల్లో. 20888 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించారు.

భారీగా పెరిగిన దరఖాస్తుల సంఖ్య

నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 2025 మార్చిలో జరగనున్న ఎన్నికకు ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయుల నుంచి ఓటు హక్కు కోసం భారీగా నమోదు చేసుకున్నారు. 2019లో 12 జిల్లాల్లో 191 మండలాల్లో 20888 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించారు. 2025లో జరగనున్న ఎన్నిక కోసం ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాల నుంచి 27 వేల 44 6మంది ఉపాధ్యాయులు ఆరో తేదీ 7 గంటల వరకు ఓటు హక్కు కోసం నమోదు చేసుకొని ఉన్నారు.. 2019లో 20వేల 888 మంది ఉపాధ్యాయులకు ఓటు హక్కు అవకాశం కల్పించారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో 27 వేల 44 6మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు ఎంతమందికి అవకాశం వస్తుందో వేచి చూడాల్సిందే. ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు భారీగా నమోదు చేసుకొని ఉన్నారు.

ఇంకా మిగిలే ఉంది పరిశీలన

ఈ నెల 23నముసాయిదా జాబితా ప్రకటించి.. ఈ జాబితాపై అభ్యంతరాలను డిసెంబరు 9 వరకుస్వీకరిస్తారు. డిసెంబరు 25వరకు అభ్యంతరాలు పరిష్కచి అదే నెల 30న ఓటరుతుది జాబితా విడుదల చేయనున్నారు

ఓటర్ అవగాహనా సదస్సు



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోనిమీనా ఇంజనీరింగ్ కళాశాలలో ఓటర్ సదస్సును ఎస్‌వీఈఈపీ నోడల్ అధికారి, డీఎల్‌పిఓ రాఘవరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ఓటు రూపంలో దానిని సక్రమంగా వినియోగించుకొని సుపరిపాలన అందజేసే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరి బాబు, ఎంఈ ఓ బాలు, మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, డిటి కల్పన, ఫణి మీనా ఇంజనీరింగ్ కాలేజీ సిబ్బంది, డివిజనల్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

గురువారం | నవంబర్ 07 , 2024 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- నకిరేకల్

పట్టణంలోని తాటికల్ రోడ్డు దళిత కాలనీకి చెందిన దినసరి కూలీ పడిదల కృష్ణ గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ .5 వేల ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట వంటపాక అంబేద్కర్, వంటపాక తిరుపతయ్య, వంటపాక లక్ష్మయ్య, వంటపాక నక్షత్, సుధాకర్, గుండ్లపల్లి నాగరాజు, పాలడుగు నాగేష్, వంటపాక విక్రం, వంటపాక శీను, వంటపాక రాజేష్, పాలడుగు నరేష్, వంటపాక జానీ, వంటపాక లక్ష్మణ్ ఉన్నారు.

ఎమ్మెల్సీగా రెండవసారి గెలిపించండి

- ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్

ఎమ్మెల్సీగా రెండవసారి పోటీ చేస్తున్న తనను గెలిపించాలని ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు.బుధవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడారు. తాను 2019 మార్చిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికై ఇప్పటికీ కొనసాగుతున్నానని తన టర్మ్ 2025 మార్చ్ ఉంటుందని తిరిగి రెండవసారి మార్చిలో ఎన్నికలు జరగబోతున్నాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ రాష్ట్ర కమిటీ తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందన్నారు. గడిచిన ఐదున్నరేండ్లలో కాలంలో నిజమైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విద్యారంగ సమస్యలు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరాయంగా కృషి చేస్తూ వచ్చానన్నారు. విద్యారంగా పరిణామాల్లో వస్తున్న మార్పులు గమనించి పాఠశాల విద్యలో ఎలాంటి మార్పులు చేయాలి ఇంటర్ విద్యలో ఎలాంటి మార్పులను చేయాలన్నారు. డిగ్రీలో ఎటువంటి మార్పులు చేయాలి అనే అంశాల పట్ల శాసనమండలిలోగాని, బయట గాని మాట్లాడుతూ అవసరమైన ప్రతిపాదనలు చేస్తూ మార్పులకు కావాల్సిన అంశాలపై బుక్లెట్ కూడా ప్రింట్ చేయడం



జరిగిందన్నారు. ఇలా తాను పనిచేస్తున్నానని కాబట్టి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను రెండవసారి ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే విద్యారంగం పట్ల సానుకూల ధోరణితో ఉందని కానీ కొన్ని పనుల విషయాల్లో ప్రచారం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండగా ఒక్క డీఎస్ఏ ఇవ్వడం వలన ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు.పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెన్షన్ విధానం పై ప్రభుత్వం ఇప్పటివరకు చర్చలు చేయడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైమరీ స్కూళ్లలో ఫ్రీప్రైమరీ తరగతులు నిర్వహించకపోతే ప్రభుత్వ పాఠశాలలు కొనసాగే అవకాశం లేదని ఉండదన్నారు. వచ్చే విద్యుత్ సంవత్సరము నుండి ప్రాథమిక పాఠశాలలో ఫ్రీప్రైమరీ తరగతులు నిర్వహిస్తూ తరగతికి ఒక టీచర్ తరగతికొక గది ఉండే రకంగా పాఠశాలలను అవసరమైతే ప్రియార్గనైజేషన్ చేయాలన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం బడ్జెట్‌లో పేర్కొనడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల్లో నూతన స్కూల్లో అవసరం లేదని స్పష్టంగా కనిపిస్తుందన్నారు.గురుకులాలలో ఇంటిగ్రేటెడ్ గురుకులాలు నిర్మిస్తున్నారని ఇది మంచి పరిణామమన్నారు.కులాలవారీగా పిల్లలను విడదీయడం మంచిది కాదని, అన్ని కులాల పిల్లలు ఒకే దగ్గర చదువుకున్నప్పుడు మాత్రమే భారతదేశంలో సామాజిక అంతరాలు తొలగిపోతాయన్నారు.మోడల్ స్కూల్ టీచర్లకు జీరో ఒన్ జీరో(010) ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.కేజీబీవీ టీచర్లు చాలా తక్కువ జీతభత్యాలకు పనిచేయుచున్నారని వాళ్ళందరికీ బేసిక్ పే చెల్లించాలన్నారు. గురుకుల కేజీబీవీలో పనిచేస్తున్న టీచర్లకు హెల్త్ కార్డులు జారీ చేయాలని జారీచేసిన హెల్త్ కార్డులను సరియైన విధంగా పనిచేసేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులందరూ కూడా ఓటర్లుగా నమోదు చేయించుకొని తిరిగి రెండవసారి తనను ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు సవరణ పారదర్శకంగా ఉండాలి

- జిల్లా ఎన్నికల జాబితా పరిశీలకులు ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల జాబితా పరిశీలకులు,ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్ పారదర్శకంగా ఉండాలని తెలిపారు.బుధవారం మినీ మీటింగ్‌హాలులో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై కలెక్టర్ హనుమంతరావు ఎన్నికల జాబితా పరిశీలకులు అహ్మద్ నదీమ్‌కు జిల్లా గురించి వివరించారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ప్రతి ఇల్లు సర్వే చేయాలన్నారు. ఓటరు జాబితా సవరణపై, యాప్ వినియోగంపై బూత్ లెవెల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలన్నారు.ఫామ్ 6, 7, 8 దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చూడాలని తెలిపారు. ఎ.ఆర్.ఓ లు, ఎ.ఇ.ఆర్.ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను నిర్ణీత సమయంలో తనిఖీ చేయాలని సూచించారు. తేదీ. 01-01-2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరిని ముందస్తుగానే గుర్తించి ఓటరు నమోదు చేపట్టాలని తెలిపారు.ప్రతి పోలింగ్ స్టేషన్ లో బూత్ లెవెల్ ఎజెంట్ నియమించి ప్రక్రియ ఎలా జరుగుతుందో చూడాలన్నారు. ఈ నెల 9, 10 వ తేదీలలో స్పెషల్ క్యాంపెనింగ్ డే ఉన్నందున ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎక్కువగా ఓటరు నమోదు నమోదైందన్నారు. భువనగిరి నియోజకవర్గంలో 2,21,589 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, ఆలేరులో 2,36,837 మొత్తం కలిపి జిల్లాలో 4,58,426 మంది ఓటర్లుగా నమోదు కావడం జరిగింది. సర్వీస్ ఓటర్లుగా భువనగిరి నియోజకవర్గంలో 56, ఆలేరు నియోజకవర్గంలో 106 మొత్తం 162 మంది సర్వీస్ ఓటర్లుగా నమోదు కావడం జరిగిందన్నారు. ఈనెల 28 వరకు ఓటరు గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటర్ల తుది జాబితా 06.01.2025 రోజున తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గంగాధర్, భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, తహసీల్దార్లు, ఎలక్షన్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

నవతెలంగాణ -నాగార్జునసాగర్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. బుధవారం కృష్ణానది జలాశయంలో చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరిన నగండ్ల, నాగార్జునసాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌లో , సాగర్ రిజర్వాయర్లో సుమారు 26 లక్షల చేప పిల్లలను మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం వదిలిందని దానిలో ప్రస్తుతం సాగర్ రిజర్వాయర్ లో మొత్తం 13,లక్షల 72,000 చేపలను పంపిణీ చేశామని తెలిపారు. వీటిలో కట్ల40 శాతం,రోహు50 శాతం, మిరుగాల 10 శాతం విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లలను పూర్తిగా స్థాయిలో లెక్కించి విడుదల చేసే వరకు నాగార్జునసాగర్ మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు అందుబాటులో ఉండాలని కోరారు .అనంతరం మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి,అనుముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,ఎస్పీఎఫ్ ఎస్సై రఘుబాబు,జిల్లా మత్స్యశాఖ సూపరెంటెంట్ శ్రీను, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ ఆఫీసర్స్ కిషోర్,రఘురామ్,రాజేష్, నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



'డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో సమస్యలను పరిష్కరిస్తా'

నవతెలంగాణ- దేవరకొండ



డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీల్లో సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని డబుల్ బెడ్ రూం కాలనీ వాసుల సమస్య పరిష్కారం కోసం ఆర్డబ్ల్యూఎస్ , విద్యుత్ అధికారులతో డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించారు. కాలనీవాసుల విద్యుత్తు ,తాగునీటి వసతి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజ్ కుమార్, ఈ ఈ హుస్సేన్, డీఈలు విద్యాసాగర్, నాగేష్, ఏడి సైదులు, మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజీ ఎంపీపీ జాని యాదవ్, పీఏసీఎస్ చైర్మెన్ జాల నర్సింహ రెడ్డి, మున్సిపల్ ఏఈ రాజు, శంకర్, వివేక్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మున్సిపల్ మాజీ చైర్మెన్ వడ్త్య దేవేందర్ నాయక్, కౌన్సిలర్ జయ ప్రకాష్, కిన్నెర హరికృష్ణ, ముచ్చర్ల గిరి, సుభాష్ పాల్గొన్నారు.

4వ వార్డులో కుటుంబ సమగ్ర సర్వే

నవతెలంగాణ- నకిరేకల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, కుల గణన సమగ్ర కుటుంబ సర్వేను బుధవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు సంతోష్ నగర్ లో చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, సర్వే అధికారులు ఎన్యు మరేటర్స్ పాల్గొన్నారు.

బైక్ డివైడర్‌ను ఢీకొని యువకుని మృతి

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



బైకుపై వెళ్తున్న ఓ యువకుడు డివైడర్‌ను ఢీకొని మృతి చెందిన ఘటన బుధవారం పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన తిరుమల పర్వతాలు కొడుకు తిరుమల అజయ్ దేవరకొండ లోని తన మిత్రుడు అయినటువంటి కార్తీక్ పుట్టినరోజు వేడుకలకు హాజరై తిరిగి తన బైక్ పై మిత్రుడు కార్తీక్ ను తీసుకొని కొండమల్లేపల్లికి వచ్చి సాగర్ రోడ్డు వైపులో ఉన్న తన ఇంటి వద్దకు వెళుతుండగా బైకు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పై ఉన్న డివైడర్ను బైక్ బలంగా ఢీకొనడంతో అజయ్ కు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. అజయ్ మిత్రుడు కార్తీక్ గాయాలు కాగా దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స చేస్తున్నారు . తండ్రి పర్వతాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ -కేతేపల్లి



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఇనుపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో తేమ శాతాన్ని,సౌకర్యాలను ఆయన పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, కొనుగోలు చేసిన ధాన్యం,ట్యాబ్ ఎంట్రీ ,చెల్లింపుల వివరాలను, అదేవిధంగా ధాన్యం తేమ, లారీలు, హమాలీ తదితర వివరాలన్నింటినీ కేంద్ర నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. ఇనుపాముల ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు 135 మంది రైతులు ధాన్యం తీసుకురాగా , 56 మంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు, 25 మంది రైతుల ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసినట్లు తెలిపారు. ధాన్యం అమ్మిన 8 మంది రైతులకు డబ్బులను చెల్లింపులు చేయడం జరిగిందని, ఈ కేంద్రంలో 12 లారీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాలజిల్లామేనేజర్‌హరీష్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ,అవుట్ సోర్సింగ్ లిస్టులో జీపీ సిబ్బందిని చేర్చాలి

- జీపీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ లిస్టులో జీపీ సిబ్బందిని చేర్చాలని జీపీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏండ్ల తరబడిగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులుగా పారిశుద్ధం మంచినీరు సరఫరా, వీధిలైట్లు, డంపింగ్‌యార్డ్ , హరితహారం, పల్లెప్రగతి, ఇంటి పనులు, భూమిసిస్తులు, మార్కెట్ల నిర్వహణ, దుకాణాల పనులు, వసూలు, ఆఫీస్ నిర్వాహణ పనుల్లో వివిధ కేటగిరీలుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ అనారోగ్యం పాలవుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని తెలిపారు. రాష్ట్ర కార్మికుల బతుకులు ఎల ప్రభుత్వాలు మారినా కార్మికుల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయలేదని కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కావడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరిపాండు, కల్లూరి మల్లేశం నాయకులు, జిల్లా సహాయ కార్యదర్శి మాయకృష్ణ, ఉపాధ్యక్షుడు గొరిగే సోములు, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బందెల భిక్షం,గడ్డం ఈశ్వర్, నాయకులు మంద యాదగిరి, బాలరాజు, బాబు, సలీం, కిష్టయ్య, రాము, ఎల్లయ్య, సురేందర్ ,బాలయ్య,రమేశ్,స్వామి, లక్ష్మమ్మ, భాగ్య, భాగ్యమ్మ, రేణుక, విజయలక్ష్మీ, ప్రమీల, అరుణ, లక్ష్మీ పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల కేటాయింపు పై కలెక్టర్‌ను కలిసిన సీనియర్ జర్నలిస్టులు



నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పలువురు నల్లగొండ జిల్లా సీనియర్ జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో హౌసింగ్ సొసైటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు ఫహీమ్ జీ, గుండగోని జయశంకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పులి మామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి రవికుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ జానయ్య తదితరులు ఉన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించే ప్రభుత్వాలపై పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం


నవతెలంగాణ-రామన్నపేట

మూడోసారి దేశంలో అధికారంలోకి వచ్చినబీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రజల్లో మత వైషమ్యాలను ప్రేరేపిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం విమర్శించారు.మండలంలోని పల్లివాడ గ్రామంలో ఆ పార్టీ పార్టీ ఎనిమిదవ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఆదాని, అంబానీలకు దోచిపెడుతూ కార్మిక, ప్రజా వ్యతిరేక చట్టాలు చేస్తూ ప్రజా వ్యవస్థను విధ్వంసం చేస్తుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, నల్లధనాన్ని తీసుకొస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసగించిందని విమర్శించారు.రాష్ట్రంలో 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో విఫలమైందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా పావిరాల మత్స్యగిరి, సహాయ కార్యదర్శిగా గట్టు ఉపేందర్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జలలపెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యుడు కల్లూరి నాగేష్, శాఖ నాయకత్వం జనాపాల లక్ష్మణ్, బైకానీ నరసింహ, దండిగా నరసింహ, జనపాల రమేష్, కల్లూరి నర్సింహ, గట్టు నర్సింహ, మునేష్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిలుకూరు



విద్యుద్ఘాతంతో ఎర్రమళ్ళ నాగరాజు అనే వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొండాపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకున్నది. భార్య సరిత పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక చవితి గుడికి మైక్ సెట్ యజమాని కింద మైకు నడపడానికి కిరాయికి వెళ్లిన నాగరాజు గుడి సికంపై మైకు గొట్టం ఉండడంతో ఇనప నిచ్చెన సహాయంతో గుడిపైకి ఎక్కి మైకు గొట్టాన్ని ఇప్పుదానికి ఇనుప నిచ్చెనను వేస్తుండగా గుడి పైనుంచి ఉన్న లెవెన్ కేవీ తీగలకు నిచ్చెన ఒకసారిగా తగలడంతో విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోవడంతో కొంచెం దూరంలో ఉన్న కొంతమంది వచ్చి చూసేసరికి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని ఆటోలో ఎక్కించుకొని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా డాక్టరు చనిపోయాడని నిర్ధారణ చేశారని తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలుకూరు ఎస్సై రాంబాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- చిట్యాల



మండలం లోని ఆరెగూడెం, పెద్దకాపర్తి గ్రామాలతో పాటు పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణ కాటన్ మిల్లు లో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర డైయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతులు మధ్య దళారులను నమ్మకుండా నేరుగా సిసిఐ కేంద్రాలకు వచ్చి ప్రభుత్వము ఇచ్చే మద్దతు ధరకు పత్తిని అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జడల చిన్న మల్లయ్య ,కాటం వెంకటేశం ,దుబ్బాక అమరేందర్ రెడ్డి, మారగోని అంజనేయులు, ఏనుగు రఘుమారెడ్డి ,నర్రా మోహన్ రెడ్డి, అద్దెల లింగారెడ్డి ,ఎద్దులపూరి కృష్ణ, అంతటి వెంకటేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

డీవైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల మల్లేష్ కోరారు. బుధవారం ఆయన మండలంలోని హన్మాపురం గ్రామంలో ఆ సంఘం జిల్లా మహాసభల కరపత్రాలను విడుదలచేసి మాట్లాడారు. నవంబర్ 10, 11వ తేదీలలో వలిగొండ మండలకేంద్రంలో జిల్లా మహాసభలు జరగనున్నాయని, జిల్లావ్యాప్తంగా ఈ మహాసభలకు 300 మంది హాజరుకానున్నట్టు తెలిపారు. ప్రస్తుతం మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా పేరుతో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగ భృతి రూ.4016 ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు.విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం చెందిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరారు.యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తూ భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు మోటేశివశంకర్, దయ్యాలప్రమోద్, ఉపేందర్, శ్రీశైలం, రాజు, రాములు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురంలో సర్వే ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సంస్థాన్‌నారాయణపురంలో బుధవారొ సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. మండలంలో 31 గ్రామపంచాయతీలో ఉండగా ఇంటి పన్ను చెల్లింపు రికార్డుల ఆధారంగా13,668 ఇంట్లో ఉన్నట్టు అధికారులు గుర్తించారు.ఆన్లైన్‌లో పేర్లు నమోదు చేసుకోకుండా మరొక 1500 ఏండ్ల వరకు ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అన్ని కుటుంబాలను నేటి నుంచి 60 రోజులపాటు 75 ప్రశ్నలతో సర్వే చేసేందుకు 97 మంది ఎలిమినేటర్లు, మరో 10 మంది సూపర్వైజర్లను నియమించినట్లు తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ నర్సింహారావు తెలిపారు.సర్వే సిబ్బంది అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పి ప్రజలు సహకరించాలని కోరారు.



శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రం విడుదల

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.స్వామి వారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు.ఎమ్మెల్యే ఆలయ సిబ్బంది శాలువాతో సన్మానించడంతో పాటు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు, కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-రాజపేట



గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన గౌటే నర్సమ్మ కుటుంబానికి బుధవారం గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు పూస బాలయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు గౌటే రాజు, కాంగ్రెస్ మండల నాయకులు సున్నం బట్టి రాజు, గౌటే బాలరాజు, తత్తరి బాలనర్సు, గౌటే అచ్చాలు, గౌటేమల్లేష్, మామిడినరసింహ, వరిమడ్ల కనకయ్య, కొత్త జనార్దన్, గౌటే భరత్, గౌటే కృష్ణ, గౌటే సతీష్, చెరుకు కర్ణాకర్, దోమల ఆంజనేయులు, ఎనబోయిన వెంకటేష్, గౌటేభాస్కర్, గౌటేఅరుణ్, దార్ల నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే చేపట్టిన అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అధికారులు, ఉపాధ్యాయులు ప్రారంభించారు.సమగ్ర సర్వేలో సుమారు 74 అంశాలవరకు ఇంటింటి నుండి సమాచారాన్ని సేకరణ చేపట్టారు. గ్రామాలలో ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలను ఇన్‌చార్జి ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు.

మార్కెట్లలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆరుగాలం శ్రమించి పంట పండించి మార్కెట్‌కు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు, కనీస మౌలిక వసతులు మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు విశ్రాంతి గదుల సౌకర్యం కల్పించాలని బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం వ్యవసాయ మార్కెట్లో వడ్ల కొనుగోలను బీజేవైఎం కిసాన్ మోర్చా సభ్యులు పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వడ్లు ఎండబోసేందుకు తాడిపత్రిలు ఇవ్వడం లేదన్నారు. సౌకర్యాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు నందగంగేష్, నాయకులు మల్రెడ్డి నరసింహారెడ్డి, కమిటికారి కృష్ణ, తునికి దశరథ, బందెల సుభాష్, ద్వారపు రమణ, యేలుగల వెంకటేశ్, రాజు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగావిఫలమైందని బీజేపీ మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామిగౌడ్ అన్నారు.ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ అక్టోబర్ నెలలో ఏర్పాటు చేయాల్సిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పుడు ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే చాలా వరకు రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించారని, దీంతో పంటలకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల ఊబిలో చిక్కుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి వడ్డేపల్లి కిషన్, మండల నాయకులు కంతిరవి,అమరేందర్, సారయ్య, కృష్ణమూర్తి, పరుశరాములు, శివ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని నరసాపురం, నేమిల, లక్ష్మక్కపల్లి, జాల గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన డైరెక్టర్లు ధర్మ గోపాల్‌రెడ్డి, ర్యాక నరసింహులుతో కలిసి రేణిగుంట పీఏసీఎస్ చైర్మెన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఊట్కూరు అశోక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రాజపేట

బీజేపీ బలోపేతంకోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్‌గౌడ్ నిరంతరం శ్రమిస్తారని పార్టీ నాయకులు ప్రజలు అన్నారు. రాజపేటలో బీజేపీ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్‌గౌడ్ పుట్టినరోజు వేడుకలు పార్టీకార్యకర్తలు అభిమానులు మంగళవారం రాత్రి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజేపీ రాజపేట మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, గిరిజనమోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్, మండల కార్యదర్శి సాధనబోయిన శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసోజు సంపత్, బిజెవైఎం మండల అధ్యక్షుడు మార్క శివ, ప్రధాన కార్యదర్శి కోయ మధు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎర్రగోకుల వినోద్ పాల్గొన్నారు.

రైతు మద్దతు ధరకు తమ పంటను అమ్ముకోవాలి

నవతెలంగాణ-మోత్కూర్

రైతు పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారంమోత్కూర్ మండలం అనాజిపురం గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండించిన పంటను ప్రతి ఒక్క రైతు మద్దతు ధర రూ.7500 అమ్ముకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వడాయిగూడెంలో సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలో సామాజిక, ఆర్థిక ,విద్య ఉపాధి, రాజకీయ , కుల సర్వే కార్యక్రమాన్ని బుధవారం అదనపు కలెక్టర్ గంగాధర్ పరిశీలించారు. అనంతరం వడాయిగూడెం గ్రామపంచాయతీని సందర్శించి, హౌస్ లిస్టింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సర్వే ఎలాంటి తప్పులు లేకుండా వాస్తవమైన సమాచారం వచ్చే విధంగా ఎన్యుమరేటర్లు కుటుంబ సభ్యుల వద్ద నుండి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎన్.శోభారాణి, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు భద్రత నిల్

- మాజీ ఎమ్మెల్యే గొంగిడిసునీతామహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని , రోజురోజుకు మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు ,అఘాయిత్యాలు పెరిగిపోయాయని ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యాదగిరి లక్ష్మీనర సింహస్వామికి మొక్కులు, మొక్కిన సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుటకు 8వ తేదీ వస్తున్నారని, వారు చేసిన తప్పిదాలను శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు క్షమించాలని కోరుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో రైతుల ఉసురుతీస్తున్నారని, ఖమ్మం జిల్లాలో వరదలతో నష్టపోయిన కుటుంబాలకు 16000 ఇస్తానని మాట ఇచ్చి తప్పినాడని,కానిస్టేబుల్ కుటుంబాలను రోడ్డుపాలు చేసినారని,ఆదిలాబాద్ జిల్లాలో ప్రజలను మంచినీటికి గోసపెట్టినరని వివరించారు.వ్యవసాయ విస్తరణ అధికారులను ఇబ్బందుల పాలు చేశారని,అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న సిబ్బందిని, ఆశా వర్కర్లను, గ్రామపంచాయతీ,మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వకుండా అందులో పనిచేస్తున్న సిబ్బందిని ఆగం చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.రేవంత్‌రెడ్డిని క్షమించండని,ఆటో డ్రైవర్లకు ఉపాధి లేకుండా ఉసురుతీస్తున్నారని తెలియజేశారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటాడుకున్నడని, లాఠీలతో కొట్టించి కేసులు పెట్టి భవిష్యత్తు లేకుండా చేశాడన్నారు. ఉద్యోగస్తులకు మాయమాటలు చెప్పి డిఏలు ఎగకొట్టినా,పిఆర్సి వాయిదా వేసినా,మూసి, హైడ్రా పేరిట బడుగు బలహీన వర్గాలను మధ్య తరగతి కుటుంబాలను, పేద కుటుంబాలను నరకయాతన పెడుతున్నాడని తెలిపారు.తను ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని ప్రతి పుణ్యక్షేత్రానికి వెళ్ళినప్పుడు దేవుళ్ళ మీద ప్రమాణం చేసి మాట తప్పిన రేవంత్‌రెడ్డిని మీరు తప్పకుండా క్షమించాల్సిందేనన్నారు.తెలంగాణ ప్రజలను కాపాడాల్సిన బాధ్యత లక్ష్మీనరసింహస్వామిదేనిని పేర్కొన్నారు.



డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బీబీనగర్

ఈనెల 10,11వ తేదీలలో వలిగొండ పట్టణకేంద్రంలో నిర్వహించే డీవైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి మండల కిరణ్‌కుమార్ కోరారు.బుధవారం పట్టణకేంద్రంలో మహాసభల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు పద్ధతి యాదగిరి, ఓవల్దాస్ సతీష్, విష్ణు, బస్వారెడ్డి, గొలనుకొండ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

తొర్ర యాదమ్మకు నివాళులర్పించిన అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలకేంద్రానికి చెందిన ,ప్రముఖ వ్యాపారవేత్త తొర్ర విష్ణు తల్లి తొర్రయాదమ్మ అనారోగ్యంతో బుధ వారం మృతి చెందగా యాదమ్మ పార్థీవదేహంపై అఖిలపక్ష నాయకులు, ఉపాధ్యాయులు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, జన్నాయి కోడి నగేష్, రచ్చ గోవర్ధన్, డి.నర్సింహాచారి, బత్తిని ఉప్పలయ్య, ముద్దసాని సిద్ధులు, ఎద్దువెంకన్న, ఉపాధ్యాయులు టి.ఉప్పలయ్య, యాస పద్మారెడ్డి, పంజాల నర్సయ్య, డి.వెంకన్న పాల్గొన్నారు.



నేడు సీపీఐ(ఎం) మండల మహాసభ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలోని రాఘవేంద్ర గార్డెన్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) 8వ మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి కోరారు. మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామ శాఖల కార్యదర్శులు సమయానికి హాజరుకావాలని కోరారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, బట్టుపల్లి అనురాధ,కల్లూరి మల్లేష్,జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి హాజరవుతున్నట్టు తెలిపారు.

ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం

నవతెలంగాణ - చండూరు



చండూరు మున్సిపాల్ ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లు మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న ఏడు ఖండాలలో అంటార్కటిక ఖండం తప్ప మిగిలిన ఆరు ఖండాలలో పంటలు పండించి ప్రపంచాన్ని పోషించడంలో కీలకపాత్ర, పోషించుచున్న ట్రాక్టర్ల పాత్ర చాలా కీలకమని, ట్రాక్టర్ యజమానిగా రైతుకు సేవలందించుచున్న తమని గుర్తించి ప్రపంచ దేశాలలో మాకంటూ ఒక రోజు గుర్తించడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం పట్టణంలో అసోసియేషన్ నుండి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాపోలు వెంకటేశం, పెద్దగోని మల్లేష్ ,సద్దల ఆంజనేయులు , మారగోని హనుమంతు, బొల్లె పల్లి రమేష్ , సల్కునూరి యాదయ్య , చెదురువెల్లి శ్రీను , మారగోని లింగస్వామి, గండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

1104 యూనియన్ జెన్‌కో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యాసయ్య

నవతెలంగాణ- నాగార్జునసాగర్



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలలో నాగార్జునసాగర్ జెన్‌కో రీజన్ కు చెందిన యాసయ్యను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు .యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేమునూరి వెంకటేశ్వర్లు , ప్రధాన కార్యదర్శిగా జి. సాయిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా కే. కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శిగా వి దుర్గా అశోకులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా యం. యాసయ్య ను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నుండి ఈ. శ్రీనివాసులు, రామయ్య,, కోటేశ్వరరావు, టి. సురేష్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భేషరతుగా క్షమాపణలు చెప్పాలని దళిత సంఘం జిల్లా నాయకుడు, కౌన్సిలర్ కొమ్ము శ్రీ నివాస్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8న జరిగిన బీసీ గర్జన సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలిచి సీఎంను, మంత్రులను, ఎమ్మెల్యేలను విమర్శించడం సరైంది కాదన్నారు. తన పదవి కోసం పబ్బం గడుపుకునేందుకు అనేక వేషాలు వేసే మల్లన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని విమర్శించడం తగదన్నారు. బ్లాక్‌మెయిల్ చేయడమే అతని నైజమని ప్రజా బలంతో గెలిచిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను దూషించడం మంచి పద్దతి కాదన్నారు. దీన్ని తీవ్ర స్థాయిలో దళిత సంఘాలు ఖండిస్తున్నాయని పేర్కొన్నారు. పద్ధతిని మార్చుకోని తక్షణమే విమర్శలు ఉపసంహరించుకోని బేషరతుగా క్షమాపణలను చెప్పకుంటే తీవ్ర పరిణామాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఊర రామకృష్ణ, కత్తుల చిన్న, చినపంగ బాబ్యా , యడవెల్లి వెంకటేష్, దైద కాశయ్య, శ్రీనివాస్, మందా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల, నార్కట్ పల్లి, మండలాలోని గ్రామ మంచినీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ముగిసింది. సందర్భంగా నాలుగు అంశాల మీద ప్లంబింగ్ ,పంపుసెట్లు రిపేర్,హ్యాండ్ పంపు రిపేర్ ,నీటి నాణ్యత అవగాహన పరీక్ష లో శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ వ్యార్యక్రమమునకు ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శాంతకుమారి, డిఈఈ ఆకారపు నరసింహ, చిట్యాల ఎంపీడీవో జయలక్ష్మి , ఏఈ చిట్యాల సత్యం , అరుణ్ కుమార్ , నీటి నాణ్యత శిక్షకులు వీరారెడ్డి, క్రాంతి కుమార్,ఉపేందర్ , గ్రామ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవ తెలంగాణ -నకిరేకల్



మండలంలోని నోముల గ్రామానికి చెందిన కొడదల చంద్రయ్య మేనకోడలి వివాహం బుధవారం జరగగా ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణానికి చెందిన సమ్మెట నాగరాజు కుమార్తె - కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమానికి ఎచిన్నారులను ఆశీర్వదించారు. కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన కాసాని చంద్రయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నకిరేకల్ పట్టణంలోని పద్మశాలి భవనం లో జరిగిన బెజవాడ జానకిరాములు కుమార్తె - కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి చిన్నారులను ఆశీర్వదించారు.

బీసీ గురుకుల పాఠశాలలో రీజనల్ కోఆర్డినేటర్ తనిఖీ

నవతెలంగాణ- నాగర్జునసాగర్



నాగార్జునసాగర్ లోని మహాత్మా బాపు జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను బుధవారం నల్లగొండ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ సంధ్యారాణి సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిగ్రీ ,జూనియర్ కళాశాల, పాఠశాలల విద్యార్థులతో సమావేశమై విద్యాలయంలో అందుతున్న వసతులపై స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాలయ రికార్డులను, తరగతి గదులను, వంటశాల, హాస్టల్ రూములను పరిశీలించారు. వీరితోపాటు పి ఈ టి లు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల లోటు సమాజానికి చేటు

- ప్రతి పౌరునికి అవగాహన అవసరం
- ఆర్ఎంపీ, పీఎంపీ, ఎంటీపీలు స్థాయికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవు
- డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఆడపిల్లల లోటు సమాజానికి చేటు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ తన ఛాంబర్‌లో జిల్లా స్థాయి సలహా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల లోటు సమాజానికి చేటు అని సమాజంలో స్త్రీ పురుషులు సమానమని వారి మధ్య వివక్షత చూపకుడదన్నారు. పుట్టబోయేది ఆడబిడ్డ అని తెలియగానే కొన్ని కుటుంబాలు గర్భస్రావానికి సిద్ధపడుతున్నాయని, గర్భస్రావం చేయడం చట్టరిత్యా నేరం అన్నారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గర్భిణీ స్త్రీని డెలివరి అయ్యేంతవరకు ఆశ కార్యకర్తల, అంగన్‌వాడి కార్యకర్తలతో మానిటరింగ్ చేయాలని చెప్పారు. గైనకాలజిస్ట్ ప్రిస్క్రిప్షన్.. లేకుండా ఎంటిపీ మాత్రలు అమ్మకూడదని, అలా అమ్మినట్లయితే మెడికల్ షాపులు మూసి వేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లలో డెకాయ్ ఆపరేషన్లు చేసి పుట్టబోయేది ఆడబిడ్డ అని చెప్పే స్కానింగ్ సెంటర్లు, అందుకు సహకరించే వ్యక్తులపై పై గర్భస్త పిండ పరీక్ష ప్రక్రియ నిరోధక చట్టం ప్రకారము చర్యలు తీసుకుంటమన్నారు. ఈ దురాచార నిర్మూలనకై ప్రతి పౌరుడు అవగాహనా పెంచుకోవాలని కోరారు. ఆర్ఎంపీ, పిఎంపి, ఎంటిపిలు స్థాయికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో గైనకాలజీ డిపార్టుమెంటు హెచ్ఓడి డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ సుచరిత, పిడియాషియన్ హెచ్ ఓ డి డాక్టర్ వందన, ఎంసిహెచ్ పిఓ డాక్టర్ అరుంధతి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కృష్ణయ్య, ఎన్జీవో గీత గ్రామ్య, డెమో తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గిరిజన సంఘం ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

- టీఆర్ జిఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కోర్ర శంకర్ నాయక్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ఈనెల 10వ తారీఖున హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆవిర్భావ సభను గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని ఆ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కొర్ర శంకర్ నాయక్ కోరారు.బుధవారం స్థానిక మండల కేంద్రంలో టి ఆర్ జి ఎస్ ఆవిర్భావ సభ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన అనేక హక్కులు హరించి వేయబడుతున్నాయని,ె షడ్యూలు ప్రాంతాల పరిరక్షణ , ఆరో షెడ్యూల్ హక్కుల ఉల్లంఘన, ఏజెన్సీ ప్రత్యేక హక్కులు కాలరాస్తున్నాయన్నారు. ఈ ఆవిర్భావ సభకు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు రమావత్ జవహర్ నాయక్ ,జిల్లా నాయకులు కోర్ర రాజు నాయక్ ,మెగావత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన రవీందర్

నవతెలంగాణ -నకిరేకల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణ సమగ్ర కుటుంబ సర్వే ఇంటింటికి స్టిక్కరింగ్ అతికించే



కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు వంటపాక నక్షత్, చెనగాని రాజశేఖర్ గౌడ్, ప్రమోద్, పందిరి సతీష్, నర్సింగ్ మహేష్, నల్లగొండ సాయి, నల్లగొండ మహేష్, మధు, గిరి, సాయి పాల్గొన్నారు.

23న మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఈనెల 23న మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బిసి రోడ్డులో గల జూలకంటి ఇంద్ర రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ జిల్లా చైర్మన్ లకుమల మధుబాబు తెలిపారు. నల్లగొండ పట్టణంలోని శాంతినగర్ లో గల మాల మహానాడు జిల్లా కార్యాలయంలో బుధవారం జిల్లా చైర్మెన్ మధుబాబు అధ్యక్షతన జిల్లా కో చైర్మన్లు చింతపల్లి బాలకృష్ణ, అద్దంకి రవీందర్, సంద యాదగిరి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ రిటైర్డ్ ఎస్ఐ లింగం పిచ్చయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నమల్ల అనిల్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్లో జరగబోయే మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరుకానున్నారని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితిరాష్ట్ర కమిటీ చైర్మెన్ జి. చెన్నయ్య, కో చైర్మన్లు తాళ్లపల్లి రవి, మేక వెంకన్న, ఎర్రమళ్ళ రాములు, రాజు వస్తాద్, బూర్గుల వెంకటేశ్వర్లు, కర్ణం కిషన్, బేరా బాలకిషన్, మంచాల లింగస్వామి, చెరుకు రామచందర్, గోపోజ్ రమేష్ బాబు, వినోద్, మంత్రి నరసింహ, కనకరాజు, జంగ శ్రీను, గద్దె శ్రీను, నాను, నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ ఏకుల రాజారావు, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఫౌండర్ చైర్మన్ నేతకానినరేష్, మాల ఉద్యోగుల సంఘం కన్వీనర్ అద్దంకి బుచ్చి రాములు, హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చింతపల్లి లింగమయ్య, జిల్లా కమిటీ సభ్యులు భోగరి అనిల్, పురం వేణు, ఎంప్లాయిస్ కల్చరల్ సెక్రెటరీ ఈసం యాదగిరి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ రొయ్య కిరణ్, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ ముడుసు బిక్షం, నల్లగొండ నియోజకవర్గ కో కన్వీనర్ అన్నిమల లింగస్వామి, గుర్రంపూడ్ మండల కన్వీనర్ ముసుకు పృథ్వి, నల్లగొండ పట్టణ కన్వీనర్ గండ మల్లవిగ్నేష్, కనగల్ మండల కో కన్వీనర్ నితీష్, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ -దేవరకొండ

వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు ,అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ పాల్గొన్నారు. వారితో పాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, నాగభూషణం, మాస భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తుల సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ- మునుగోడు

ఈనెల 10 తేదీన మునుగోడు మండల కేంద్రంలోని అమరవీరుల భవనంలో నిర్వహించే చేతి వృత్తిదారుల సదస్సును జయప్రదం చేయాలని చేతి వృత్తిదారుల సంఘం నియోజవర్గ సభ్యులు వరుకుప్పల ముత్యాలు కోరారు . బుధవారం మండల కేంద్రంలోని అమరవీరుల భవనంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అంతరించిపోతున్న చేతివృత్తులను కాపాడుకునేందుకు కల్లుగీత, చేనేత, గొర్రెల మేకల, మత్స, రజక, మంగలివృత్తి,కుమ్మరి,కమ్మరి,వడ్రంగి, కౌ%శీ%సలి, మేదరి, వడ్డెర, పూసల, గంగిరెద్దుల, కాటికాపర్లు, దూదేకుల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం నాయకులు సాగర్ల మల్లేష్ , జెర్రిపోతుల ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

కులగణనను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో చేపడుతున్న కులగణనను బుధవారం బసిరెడ్డిపల్లి గ్రామంలో మండల ప్రత్యేకాధికారి రాజ్ కుమార్ ఎంపీడీఓ ఉమా దేవీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక వర్గాల వారీగా కులగణన చేసి సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే ప్రారంభించిందని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు సిబ్బందికి సహకరించాలని తెలిపారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు.

సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

- తహసీల్దార్ దశరథ, కమిషనర్ మున్వర్ ఆలీ

నవతెలంగాణ- చండూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కోసం ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని తహసిల్దార్ దశరథ, మున్సిపల్ కమిషనర్ మున్వర్ ఆలీ బుధవారం తెలిపారు. మండలంలోని 17 గ్రామపం చాయతీలల్లో, మున్సిపాలిటీలో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ ,కులసర్వేను ఎన్యుమరేటర్లు మొదలు పెట్టారన్నారు. ఇంటింటి కులసర్వేను మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఏఈవోలు, గ్రామపచాయతీ కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి మొదటి రోజు డోర్లపై స్టిక్కరింగ్ వేశారని తెలిపారు.దీనిలో భాగంగా మండల పరిధిలో 68 బ్లాకులల్లో 06 గురు సూపర్వైజర్లు పర్యవేక్షణలో 59మంది ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

8న కామినేనిలో శిశు సంరక్షణపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కామినేని వైద్య విద్య కళాశాలలో ఈనెల 8న శిశు సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల సూపరిండెంట్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవజాత శిశు వైద్య సమావేశం 8వ తేదీన కామినేని ఆసుపత్రినియోనాటాలజీలో ఎవాల్వింగ్ ప్రాక్టీసెస్-ఎ కోలాబరేటివ్ అప్రోచ్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ సదస్సులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుండి అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని, ఆధునిక వైద్య పద్ధతులపై తమ విలువైన జ్ఞానాన్ని పంచుకోనున్నారు. ఈ సమావేశంలో తల్లిపాల ప్రాముఖ్యత, చిన్నారుల ఆరోగ్యానికి తల్లిపాలు ఎలా ఉపయోగపడతాయి, తల్లులకు ఈ అంశంపై అవగాహన కల్పించాల్సిన అవసరం గురించి చర్చించనున్నారు. అంతేకాకుండా, ప్రతికూల పరిస్థితుల్లో శిశువుల సంరక్షణకు తల్లిదండ్రులు పాటించాల్సిన ముందు జాగ్రత్తలు, క్లిష్ట పరిస్థితులలో నవజాత శిశువులకు అవసరమైన చికిత్సా పద్ధతుల గురించి కూడా వివరాలు అందించనున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

నవ తెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధాన్యపు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరతో పాటు బోనస్ ను పొందాలని పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని సోమ్లా తండాలో ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఐకెపి సిసి ముత్తయ్య ,సరస్వతి కాంగ్రెస్ నాయకులు గుగులోత్ కృష్ణ పాల్గొన్నారు.

మానవాళికి చదువు, విజ్ఞానం ముఖ్యం

- డా.పెండెం కృష్ణ కుమార్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మానవాళికి చదువు, విజ్ఞానం ఎంతో ముఖ్యమని ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నాలుగు సార్లు పొందిన విభిన్న పాత్రాభినయ కళాకారులు, సమాజ సేవకులు, రచయిత డా. పెండెం కృష్ణ కుమార్ అన్నారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు మేరకు రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక సమావేశమై ప్రశంసలు పొందిన ఆయన మండల పరిధిలోని సింగిరెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు మహానుభావుల చిత్రపటాలు, మెడికల్ కిట్టు, క్రీడా సామగ్రి, క్లాత్ బాగ్స్, తదితరాలు బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ కృష్ణ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వస్తువులను అందించి మంచి విషయాలను చెప్పి విద్యార్థులలో ఎంతో స్ఫూర్తిని నింపారన్నారు. 333 పాత్రలలో హిస్టారికల్, మైథాలజికల్, సోషల్, స్వతంత్ర సమరయోధులు, స్త్రీ, పురుష అన్ని రకముల పాత్రలలో నటించిన కృష్ణ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నల్ల శ్రీనివాసులు, సరిత, ప్రమీల పాల్గొన్నారు.

ఎంజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఒగ్గు విశాఖ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన ఒగ్గు విశాఖను మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ తెలియజేశారు అనంతరం గాదె రమేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఏబిసిడిలు ఎస్సీ వర్గీకరణ తీర్పు వచ్చిన మరుక్షణమే సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించినప్పటికీ ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం లేదన్నారు అనంతరం ఎంజిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులు గాదె రమేష్ ఎం గోపి పి రఘులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ అమలకు ప్రభుత్వం ప జరిగేత పోరాటంలో తనవంతు కృషి చేస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో ఏంజెఎఫ్ జిల్లా గౌరవ సభ్యులు బరిగా వెంకటరత్నం బరిగెల వీరయ్య జర్నలిస్టులు చిలక సైదులు రవి నెమ్మాది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా సంక్షేమ అధికారి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిధిలోని తొండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా సంక్షేమ అధికారి నర్సింగరావు ఆకస్మికంగా సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. పౌష్టికాహార పంపిణీ, బాలింతలు, పిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కందుకూరి మంగమ్మ, అంగన్వాడి టీచర్ మంజుల పాల్గొన్నారు.

మణిగండ్ల గుట్టలను మైనింగ్ సంస్థలకు లీజుకు ఇవ్వొద్దు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 580లోని సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మణిగండ్ల గుట్టను మైనింగ్ సంస్థలకు లీజుకు ఇవ్వకూడదని గొర్రెల మేకల కాపారులకు, భూమి లేని నీరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దయ్యాల నర్సింహ్మ,మద్దెపురం రాజు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయా సంఘాల జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి గుట్టలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ల రేపాకతో పాటు మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం, పహిల్వాన్ పురం, మాందాపురం, టేకుల సోమారం మొదలైన ఆరు గ్రామాలకు సంబంధించిన వేలాది గొర్రెల, మేకల మందలకు అనేక ఏండ్లు నుండి పచ్చి మేతను అందిస్తున్న ఈ గుట్టలను 30 ఏండ్ల కిందట అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 559 జీవో ప్రకారం స్థానిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలకు మేతకోసం కేటా యించాలని పోరాడి సాధించుకున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల మార్కెట్ కోసం పదెకరాల స్థలం కేటాయించిందని గుర్తు చేశారు. సహజంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను నాశనం చేసి చెట్లను నరికి,మట్టిని తవ్వి,గుట్టల అవశేషాలను మాయం చేసే ప్రయత్నాలను ఆయా గ్రామాల ప్రజలు ఐక్యంగా ఉండి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 20న నిర్వహించిన గ్రామసభలో జిల్లా పర్యావరణ శాఖ అధికారులు స్థానికేతరులతో పెట్టుబడిదారులకు అనుకూలంగా తీర్మానాలు రాయించే ప్రయత్నాలను స్థానిక ప్రజలు నిరసన తెలపగా అక్కడి నుండి అధికారులు వెళ్లిపోయారని తెలిపారు. ఈ గుట్టలను మైనింగ్ సంస్థలకు లీజుకు ఇవ్వడం వల్ల పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల పంట పొలాలు దుమ్ము దూళితో నిండి నాశనం అవుతాయని విమర్శించారు. ప్రభుత్వం గుట్టకు వెళ్లేందుకు దారిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కల్యాకరి రామచందర్, ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి కొమ్ము స్వామి, స్థానిక మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్, మదర్‌డెయిరీ చైర్మెన్ మల్లేష్ ,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాలస్వామి, దంతూరి రవిశంకర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, రేపాక ముత్యాలు, గుడిసె వెంకటేష్, వనగంటి శంకరయ్య, నల్ల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

హత్యా? ఆత్మహత్యా!



హత్య చేశారంటూ మృతుని బంధువులు రాస్తారోకో

నవతెలంగాణ -దేవరకొండ

పీఏ పల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామానికి చెందిన మస్కా వెంకటయ్య(38) ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. గ్రామ శివారు వ్యవసాయ తోటలో మంగళవారం చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోగా బుధవారం వెలుగులోకి వచ్చింది. వెంకటయ్యది హత్యా ,ఆత్మహత్యా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా వెంకటయ్యను హత్య చేసి చెట్టుకు ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని బంధువులు ఆరోపిస్తూ గుడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద గుమ్మడం గ్రామానికి చెందిన ఓ మహిళను దేవరకొండ మండలం మడమడక గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. వెంకటయ్య పలుమార్లు మడమడక గ్రామానికి చెందిన మహిళకు ఫోన్ చేస్తుండడంతో ఆ మహిళా భర్త ఈనెల 3 తేదీన దేవరకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దేవరకొండ పోలీసులు వెంకటయ్యను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ నెల 4వ తేదీన సదరు మహిళ వెంకటయ్య కు ఫోన్ చేసి పిలిపించినట్లు బంధువులు పేర్కొన్నారు. దీంతో ఇంటి నుంచి వెళ్లిన వెంకటయ్య బుధవారం గ్రామ శివారు తోటలో శవమై కనిపించారని బంధువులు తెలిపారు. వెంకటయ్యను హత్య చేశారని ఆరోపిస్తూ దేవరకొండ పట్టణంలోని ప్రధాన రహదారిపై శవంతో మృతిని బంధువులు రాస్తారోకో నిర్వహించారు. వెంకటయ్యను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. పోస్టుమార్టం లో డాక్టర్ల నివేదిక ప్రకారం హత్య జరిగినట్లు రిపోర్ట్ వస్తే, వెంటనే అరెస్టు చేస్తామని దేవరకొండ సిఐ నరసింహులు బంధువులకు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. మృతుని భార్య మంజుల 4 నెలల గర్భవతి . ఒక కూతురు ఉంది. భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ తెలిపారు.

సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని అనంతారం, సింగారెడ్డిపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఎన్యుమరెటర్లు ఎవరి ఇల్లులు వదలకుండా అన్ని ఇల్లులు సర్వే చేయాలని అన్నారు. ఎవరైనా సమయానికి లేకపోతే రెండవ సారి వెళ్లి సర్వే చేయాలని అన్నారు. ఈ ఇన్‌చార్జి తహసిల్దార్ లాలునాయక్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి రవి, ఏపిఎం అజయ్ నాయక్, ఏపిఓ రవి, ఎంపీఓ సంజీవ్, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, ఎన్యుమరెటర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నూతనకల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి బాలు సర్వే నిర్వహించే అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో సర్వే సిబ్బంది ఇంటింటి కూడా పత్రికలు అతికించే తీరును పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత పంచాయితీ కార్యదర్శి శర్మ పాల్గొన్నారు.

చివ్వెంల: సమగ్ర కులగణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గుంపుల గ్రామంలో బుధవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించి మాట్లాడారు. సర్వే ఆధారంగా అర్హులకు సంక్షేమపథకాలు అందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీవో దయాకర్, అర్ఐ శ్రీను, కార్యదర్శి వీరబాబు పాల్గొన్నారు.

'గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి'

నవతెలంగాణ-మునగాల

గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యక అధికారి శిరీష అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాల యంలో వివిధ శాఖల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ అన్ని గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేను నిర్ణీత సమ యంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం మండలంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పరిశీ లించారు. రైతులు కోనుగోలు కేంద్రాల్లో వడ్లను అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు బోనస్ ను కూడా పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసీల్దార్ వలిగొండ ఆంజనే యులు,ఎంపీడీవో రమేష్ దీన్ ద యల్, మండల వ్యవసాయ అధి కారి బుంగా రాజు,ఎంపిఓ దార శ్రీనివాస్,ఏపీఓ శైలజ,మునగాల పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, సింగిల్ విండో సిఈఓలు రాచ కొండ నరేందర్,పోలంపల్లి శ్రీనివాస్, రాజుల బసవయ్య, గల్లా సుధాకర్ పాల్గొన్నారు.

'అమరవీరుల ఆశయ సాధనకు పోరాడాలి'

నవతెలంగాణ-నాగారం

అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా యానాల వీరారెడ్డి స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. భూమి, భుక్తి దేశ ప్రజల కోసం పోరాటం చేసి అమరవీరులు అయ్యారని వారి పోరాట స్పూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 1 నుండి 9వ తారీకు వరకు ప్రతి గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి బహిరంగ సభలో గ్రూప్ మీటింగ్లో వారి ప్రతిభ గూర్చి ఉపన్యాసం ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్ శేఖర్ ధనుంజయ్ వీరాచారి కడారి సైదులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్‌కే. జానీపాషను అభినందించిన ఉపకులపతి

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



భారత ప్రభుత్వ క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో నిర్వహించే వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్ 2024, కంటింజెంట్ లీడర్ గా ఎంపికైన కేవీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల నడిగూడెం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్ కే జానీ పాషా ను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ బుధవారం అభినందించారు. రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొనే తెలంగాణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు నాయకత్వం వహించే కంటిన్జెంట్ లీడర్‌గా వ్యవహరించనున్నట్లు డాక్టర్ మద్దిలేటి పసుల తెలిపారు. ఎస్.కే.జానీ భాషను ఉపకులపతి , రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి అభినందనలు తెలుపుతూ తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్, కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ హరి పాల్గొన్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మణ్ నియామకం

నవతెలంగాణ-మునగాల

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మరియు సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా పల్లెటి లక్ష్మణ్ ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ బుధవారం నియామక పత్రం అందించారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర సదస్సు హైదరాబాద్ నిర్వహించారు. ఈ సదస్సులో సూర్యాపేట జిల్లాకు చెందిన పల్లెటి లక్ష్మణ్‌ను రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తన మీద ఎంతో నమ్మకంతో నన్ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీ నర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఆర్‌కె.మూర్తి ఆధ్వర్యంలో సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో నూతనంగా వచ్చిన చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించడంతోపాటు న్యాయవాద వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ బాధ్యులు బొమ్మగాని శ్రీనివాస్, కోదాడ బాధ్యులు గట్ల నరసింహారావు,మురళి, రమేష్, రాజారామ్, శ్రీధర్ పాలెటి నాగేశ్వరరావు అబ్దుల్ రహీం ఈదుల కృష్ణయ్య రంజాన్ పాషా చలం, మంద వెంకటేశ్వర్లు, రంగారావు, సీతారామరాజు, మల్లికార్జున్, గోవర్ధన్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ క్రిప్కో ఆర్‌జీబీ మెంబర్ అయిన సందర్భంగా కొత్తగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగళగిరి నాగరాజు పిఏసిఎస్ డైరెక్టర్ మంగళగిరి కృష్ణ మాజీ డైరెక్టర్ బిక్షమ్‌రెడ్డి గ్రామ అధ్యక్షుడు నకిరేకంటి యాదగిరి గుడిపూరి రమేష్ నకిరేకంటి సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ- నకిరేకల్



ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్ టి ఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఎస్ టి ఓ పణి కుమార్, తహసిల్దార్ జమీరుద్దీన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టేటి కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి యానాల కృష్ణారెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు బి ప్రకాశరావు, కే. మల్లయ్య, బి లింగారెడ్డి, బి.యన్ రెడ్డి, పి సైదులు తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో బుధవారం మాల మహానాడు రాష్ట్ర సదస్సు జిల్లా అధ్యక్షుడు వీర్లాల వేణు బలరాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మాల మహానాడు జాతీయ రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణలో మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ కులాలను మోసగించడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. అనంతరం సంఘం నియోజకవర్గ నూతన అధ్యక్షులు దగ్గుబాటి బాబురావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి హుస్సేన్ పోతుల జ్ఞానయ్య నరసింహారావు బెంజిమెన్ శ్రీను మాజీ ఎంపీపీ నిర్మల పున్నయ్య నరేందర్ కోటమ్మ బిక్షం పాల్గొన్నారు.

'ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన నేల'

నవతెలంగాణ-గరిడేపల్లి



రైతాంగం వ్యవసాయం సాగులో ఆధునిక పద్ధతులతో పాటు ప్రకృతి వ్యవసాయం చేపట్టినట్లయితే నేల సారవంతంగా మారుతుందని ప్రకృతి ప్రేమికుడు సురేష్ గుప్తా తెలిపారు. మండలం గడ్డిపల్లి గ్రామంలోని కెవికెలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా రైతులు సాగు విషయంలో మెలకువలు పాటించాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ రోజు రోజుకి భూసారం తగ్గిపోతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని ఆయన సూచించారు. కో ఆర్డినేటర్ డి నరేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఆటారి హైదరాబాద్ వారి సహకారంతో ప్రకృతి వ్యవసాయంపై రైతు శిక్షణ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ కేవీకే ద్వారా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. లయోలా అకాడమీ అగ్రికల్చర్ ఇంచార్జ్ ఎస్ జె థామస్ మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని కోరారు. మొదట ప్రకృతి ఉత్పత్తుల ప్రదర్శనశాలను ఆయన ప్రారంభించారు ప్రదర్శన క్షేత్రాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఏ కిరణ్, సిహెచ్ నరేష్, టి మాధురి, ఎన్ సుగంధి, ఏ నరేష్, కంప్యూటర్ ప్రోగ్రామర్ కెవికె సిబ్బందితోపాటు లయోలా అకాడమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం రాగిణి, డాక్టర్ జి జమీనా, ఉదయ్ భార్గవ్, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు విద్యార్థులు వివిధ గ్రామాలకు చెందిన 113 మంది రైతులు పాల్గొన్నారు.

సీఎం సిమెంట్ ఫ్యాక్టరీ రద్దు అనే కానుక ఇవ్వాలి



● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 8న పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారన్న మానసిక ఆందోళనలో రామన్నపేట ప్రజలకు తన పుట్టినరోజు కానుకగా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేస్తున్నామనే ప్రకటన చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలోని మల్లికార్జున గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రామన్నపేట ప్రాంత ప్రజలందరూ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేస్తూ ఉంటే జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు.జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యాక్టరీని రద్దు చేస్తామని, అనుమతులు ఇవ్వబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీ ఇవ్వని పక్షంలో చిట్యాల, రామన్నపేట మండలాలలోని గ్రామాల నుండి వందల సంఖ్యలో ప్రజలు, రైతులు, వృత్తిదారులు రాజకీయాలకు అతీతంగా తరలివచ్చి సిఎం పాదయాత్రను అడ్డుకొని నిరసన వ్యక్తం చేయడంకోసం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ప్రాంత ప్రజలు వ్యతిరేకిస్తూ ఆందోళన చెందుతున్న స్థానిక కాంగ్రెస్ నాయకులకు పట్టడం లేదా అన్నారు.సీఎం జిల్లాలో పర్యటిస్తున్నారని ఉద్దేశంతోనే ఆర్భాటంగా అక్కడక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారని, రైతులు ధాన్యం మార్కెట్‌లో పోసి నెలరోజులవుతున్నా పట్టించుకునే నాథుడే లేడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు బందెల రాములు, సాల్వేరు అశోక్, వేమవరపు సుధీర్ బాబు, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, నీల దయాకర్, కన్నెబోయిన బలరాం, ఎస్ కె చాంద్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఆమెర్, రామిణి లక్ష్మణ్, పున్న వెంకటేష్, లవణం రాము, బద్దుల రమేష్, జాడ సంతోష్, బొడ్డు అల్లయ్య, అమరేందర్ రెడ్డి, లవణం ఉపేందర్, ఆవుల శ్రీధర్, మామిళ్ల అశోక్, బొడ్డుపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. విద్యా సంవత్సరం అయిపోయి పై చదువులకు పోవాలంటే ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామంటూ కొన్ని ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీలు ,డిగ్రీ కాలేజీలు విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. తక్షణమే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పట్టణ కార్యదర్శి నుమాన్, పవన్, అనిల్, సతీష్ సునీల్ మహేష్, తరుణ్, కిరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-గుడిపల్లి



బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని , పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు , దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. పది నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి ఏర్పడిందన్నారు. బుధవారం పీఏపల్లి మండలం అంగడిపేట గేట్ వద్ద బీఆర్ఎస్ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలని పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పది నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చిందన్నారు. బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు. రైతులకు 15వేల రైతు భరోసా , మహిళలకు 2500, బతుకమ్మ చీరెలకు 500 ,వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తానన్న మాట తప్పిండన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యాపు రావు, మునగాల అంజి రెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, వంగాల కృష్ణారెడ్డి, రమావత్ దామోదర్, మద సుధాకర్ గౌడ్,దేపవత్ నరేందర్, రవి కుమార్, రమావత్ రవి నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, కిషన్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.